PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 316 | విజయవాడ, శనివారం 17 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 17 June 2023 | Rs

వడదెబ్బతో ఐదుగురు మృతి

- అల్లూరిలో ఇద్దరు గిరిజనులు, అనకాపల్లిలో వృద్ధ దంపతులు మరణం
- శ్రీకాకుళంలో మరొకరు

లోపలి పేజీలో..

సెమీస్‌కు ప్రణయ్

- పురుషుల డబుల్స్ జోడీ కూడా..
- క్వార్టర్స్‌లో ఓడిన శ్రీకాంత్
- ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

లోపలి పేజీలో..

ఇళ్లు కాదు... ఊళ్లే నిర్మిస్తున్నాం...

టిడ్కో గృహాల పంపిణీలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో లక్షలాది ఇళ్లతో ఊళ్లనే నిర్మిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కృష్ణా జిల్లా గుడివాడ మున్సిపాల్టీ పరిధి మల్లాయపాలెంలో శుక్రవారం ఆయన 8,912 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం ద్వారా రూ.75 వేల కోట్ల ఆస్తిని అక్కచెల్లెమ్మల చేతికి అందించామన్నారు. ఇళ్ల పట్టాల రూపంలో 30.60 లక్షల మందికి వేల కోట్ల ఆస్తిని సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల లే అవుట్లలో 21 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఒక్కో ఇంటి పట్టా విలువ ఆయా ప్రాంతాలను బట్టి కనీసం రూ.2.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే వాటి విలువ మరింత పెరుగుతుందన్నారు. ఇంటి స్థలం విలువ రూ.2.5 లక్షలుగా లెక్కించినా రాష్ట్రంలోని 75 వేల కోట్ల ఆస్తులను సామాన్యులకు అందించినట్లవుతుందని వివరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లను ఉచితంగా ఒక్క రూపాయికే ఇస్తామని, ఇతర కేటగిరీల్లోని టిడ్కో ఇళ్లపైన భారం సగానికి తగ్గిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నానన్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి గత చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకంతో నిరుపేదలు నివాసముండే 300 చదరపు అడుగుల ప్లాటు నిర్మాణానికి అప్పు తీర్చడానికి లబ్ధిదారులు ఒక్కొక్కరూ నెలకు రూ.3 వేల చొప్పున 20 ఏళ్లపాటు రూ.7.20 లక్షలకుపైగా చెల్లించాల్సి వచ్చేదన్నారు. ఈ విధానాన్ని మార్పు చేసి తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 300 చదరపు అడుగులకు సంబంధించి 1,43,600 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇంటిని కేవలం ఒక్క రూపాయికే మిగతా 7లో

వేదికపై లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అందజేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి

దగ్ధమవుతున్న కేంద్ర మంత్రి నివాసం

మంటల్లో మణిపూర్ !

- కేంద్ర మంత్రి ఇంటికి నిప్పు
- గిడ్డంగిని తగలబెట్టిన అల్లరి మూక

ఇంఫాల్ : మణిపూర్‌లో హింస కొనసాగుతూనే వుంది. తాజాగా శుక్రవారం కూడా పలు ఘర్షణలు చెలరేగాయి. ఇంఫాల్ ఈస్ట్ జిల్లా కొంగ్బా వద్ద గల కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఆర్.కె.రంజన్‌సింగ్‌కి చెందిన ఇంటిని గురువారం రాత్రి ఆందోళన కారులు ధ్వంసం చేశారు. ఇంటిని చుట్టు ముట్టిన ఆందోళనకారులు ఇంటి ఆవరణలోని కొన్ని కార్లు, ద్విచక్ర వాహనాలతోసహా మొత్తంగా ఇంటిని తగలబెట్టారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఔట్‌హౌస్ పూర్తిగా కాలిపోగా, సకాలంలో అగ్నిమాపక యంత్రాలు రావడంతో ప్రధాన ఇల్లు పూర్తిగా తగలబడకుండా కాపాడగలిగారు. పోలీసులు, పేరా మిలటరీ బలగాలు వెంటనే మంత్రి ఇంటికి చేరుకుని ఆందోళనకారులను చెల్లాచెదురు చేశారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. మణిపూర్‌లో ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఎలాంటి చర్యలు మిగతా 7లో

ఎపి లాసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి పి.రాజశేఖర్ తదితరులు

ఎపి లాసెట్ ఫలితాలు విడుదల

82.71 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గత నెల 20న నిర్వహించిన ఎపి లాసెట్-2023 ఫలితాలను వర్సిటీ వైస్‌ఛాన్సలర్ పి.రాజశేఖర్ శుక్రవారం విడుదల చేశారు. ఈ మేరకు వివరాలను లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ వెల్లడించారు. 16,023 మంది పరీక్షలు రాయగా, 13,402 మంది (82.71) ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇందులో రెండేళ్ల పిజి కోర్సులో 98.97 శాతం, మూడేళ్ల ఎల్‌ఎల్‌బి కోర్సులో 83.06 శాతం, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బి కోర్సులో 74.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. మూడేళ్ల కోర్సు పరీక్షలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కొవ్వూరు హర్షవర్ధన్ రాజు వంద మార్కులతో ప్రథమ ర్యాంక్, ప్రకాశం జిల్లాకు చెందిన కె.గంగాధర్ 97 మార్కులతో రెండో ర్యాంక్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పితాని సందీప్ 96 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఐదేళ్ల కోర్సులో విశాఖపట్నానికి చెందిన ఎం.రమేష్ 91 మార్కులతో మొదటి ర్యాంక్, గుంటూరు జిల్లాకు చెందిన చెన్నుపాటి లిఖిత 85 మార్కులతో రెండో ర్యాంక్, ప్రకాశం జిల్లాకు చెందిన ఎ.రవీంద్రచారి 85 మార్కులతో మూడో ర్యాంకు తెచ్చుకున్నారు. రెండేళ్ల కోర్సులో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన టి.రవీంద్రబాబు 101 మార్కులతో మొదటి ర్యాంక్, ఏలూరు జిల్లాకు చెందిన బి.సాయినాగ సిరిబాల 93 మార్కులతో రెండవ ర్యాంకు, విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎస్.సింధుజరెడ్డి 92 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, అధ్యాపకులు పాల్గొన్నారు. ఫలితాలను https://cets.apsche.ap.gov.in/LAWCET/LAWCET/LAWCET_GetResult.aspx వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు. కౌన్సెలింగ్ తేదీలింకా వెల్లడించలేదు.

రైతు సమస్యల పరిష్కారానికి 30న విజయవాడలో మహాధర్నా

- ఎపి రైతు సంఘం పిలుపు

ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై ఉపా కేసును ఉపసంహరించుకోవాలి

- వామపక్షాలు డిమాండ్

లోపలి పేజీలో..

బాపట్లలో ఘోరం

బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య

తన సోదరి వెంటపడొద్దన్నందుకు ఆకతాయిల కిరాతకం

లోపలి పేజీలో..

nLearn® Excellence at your fingertips | BY NARAYANA EDUCATIONAL INSTITUTIONS | 44 YEARS OF EXCELLENCE

NARAYANA : THE TRUSTED ICON OF NEET

ACADEMIC EXCELLENCE IN NEET-2023 PRODUCED

3128 DOCTORS

NEET 2023 : ALL INDIA RANKS BELOW TOP 10 (All Cat.)

AIR 3 PIYUSH JHA* App. No. 230410882637
AIR 4 SHASHANK SINHA* HT. No. 230410815258
AIR 7 PRANJAL SINGH* HT. No. 230410699884
AIR 8 PRAGATA GHOSH* HT. No. 230410006129
AIR 8 ANKITA MANDAL* HT. No. 230410416872

ALL INDIA OPEN CATEGORY RANKS BELOW TOP 500

19 20 31 35 51 52 62 69 88 89 123 128 150 171 191 197
219 225 255 256 269 284 301 303 339 344 360 385 388 417 439 451 458

NEET LONG TERM NEW BATCH COMMENCES ON 23-06-2023

THE NUMBER OF STUDENTS QUALIFIED 11259

ANDHRA PRADESH || ASSAM || BIHAR || CHANDIGARH || CHHATTISGARH || DELHI || GUJARAT || GOA || HARYANA
JAMMU & KASHMIR || JHARKHAND || KARNATAKA || KERALA || MADHYA PRADESH || MAHARASHTRA || ODISHA
PUNJAB || RAJASTHAN || TAMIL NADU || TELANGANA || UTTAR PRADESH || UTTARAKHAND || WEST BENGAL

NARAYANA VAIDYA -2024

NEET LONG TERM

ADMISSIONS OPEN

ATTRACTIVE FEE CONCESSIONS FOR MERITORIOUS STUDENTS

Programme's Features

- Special focus on the critical concepts of Physics & Chemistry
- Multiple Conceptual Tests for improvement in numerical solving abilities in Physics & Chemistry
- A thorough and effective academic follow up on the specific grey areas of every student
- Special motivational classes as per students' requirement

MARKS BASED CONCESSIONS FOR NEET LONG TERM 2023-24 COACHING

MARKS IN NEET 2023	% OF CONCESSIONS IN TUITION FEE	MARKS IN NEET 2023	% OF CONCESSIONS IN TUITION FEE
460 & Above	90%	420-429	50%
450-459	80%	410-419	30%
440-449	70%	400-409	20%
430-439	60%	380-399	15%

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Call: 1800 102 3344 | SUBSCRIBE | www.narayanagroup.com

ముందుకు కదలని 'నైరుతి'

- రాష్ట్రంలో కొనసాగుతున్న వడగాడ్పులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ నెల 8న శ్రీహరికోటలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు అక్కడి నుంచి ముందుకు కదలడం లేదు. దీంతో రాష్ట్రంలో తీవ్ర వడగాడ్పులు, ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అరేబియా సముద్రంలో ఏర్పడిన తుపాను ప్రభావంతో నైరుతి రుతుపవనాలు నిలిచిపోయాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శుక్రవారం కాకినాడ జిల్లా సామర్లకోటలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. విజయనగరం జిల్లా కంటకాపల్లి, తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 46.1 డిగ్రీలు, మన్యం జిల్లాలో కురుపాం, అప్పయ్యపేటలో 45.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 370 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 132 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శనివారం నాడు రాష్ట్రంలో 264 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 214 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కోరింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

28న 'అమ్మఒడి'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నవరత్నాలు-జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా 2023-24కు సంబంధించి నగదును విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఈ నెల 28న రాష్ట్ర ప్రభుత్వం జమచేయనుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం శుక్రవారం జిఒ ఎంఎస్ నెంబరు 54ను విడుదల చేసింది. విద్యార్థులకిచ్చే రూ.15 వేలల్లో వెయ్యి రూపాయలు స్కూల్ మెయింటెనెన్స్, మరో వెయ్యి మరుగుదొడ్ల నిర్వహణకు కట్ చేసి, మిగిలిన రూ.13 వేలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయనుంది.

వైసిపి అక్రమార్కులతో విశాఖ విలవిల

- కుప్పం పర్యటనలో చంద్రబాబు

ప్రజాశక్తి - కుప్పం, గుడిపల్లి

హుద్‌హుద్ తుపానును తట్టుకున్న విశాఖ నేడు వైసిపి అక్రమార్కులతో విలవిలలాడుతోందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. మూడ్రోజుల పర్యటనలో భాగంగా చివరిరోజు కుప్పంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. వైసిపి నాయకులు పంచభూతాలను మింగేశారని, ఇళ్లపైనా పడుతున్నారని విమర్శించారు. వైసిపి ఎంపి కుటుంబ సభ్యుల కిడ్నాప్ వైజాగ్‌లో నేటి పరిస్థితులకు ఉదాహరణని అన్నారు. ప్రజలను భయపెట్టి జగన్ ఇంతకాలం పాలన చేశాడని విమర్శించారు. ఇప్పటివరకూ అన్నీ భరించిన జనం, ఇపుడు ఎదురు తిరుగుతున్నారన్నారు. రానున్న రోజుల్లో వైసిపిని రాష్ట్రం నుంచి తరిమేయడమే మిగిలిందని వ్యాఖ్యానించారు. పులివెందులలో జగన్ భయపెట్టి గెలుస్తున్నారని, కానీ కుప్పంలో ప్రజల అభిమానంతో గెలుస్తున్నానని అన్నారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టాల్సిన బాధ్యత సీనియర్‌గా తనపై ఉందన్నారు. అందరిలా భయపడి తాను వదిలేస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుందన్నారు. అనంతరం బిసిఎన్ కన్వెన్షన్ హాలులో రామకుప్పం, శాంతిపురం మండలాల టిడిపి నాయకత్వంతో అంతర్గత సమావేశం జరిగింది. మూడు రోజుల పర్యటన రోడ్డు షోలు, బహిరంగసభలు, నియోజకవర్గస్థాయి సమీక్షలు, పార్టీలో చేరికలతో విజయవంతంగా ముగిసింది.

ఎపిఎస్‌ఆర్‌టిసిని పరిరక్షించుకోవాలి

- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ధర్న నిర్వహిస్తున్న ఆర్‌టిసి ఉద్యోగులు

ఎపిఎస్‌ఆర్‌టిసిని పరిరక్షించుకునేందుకు ఉద్యోగులంతా సంఘటితం కావాలని ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విలీనం ఆశచూపి ఆర్‌టిసిని మొత్తం ప్రైవేటీకరించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కోరింది. విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఆర్‌టిసి పరిరక్షణ, ఉద్యోగులు, రిటైర్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని భారీ ధర్నాను శుక్రవారం నిర్వహించారు. ఈ ధర్నాకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి అయ్యపురెడ్డి, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూర్ మహ్మద్ మాట్లాడారు. ప్రభుత్వంలో విలీనమైతే తమ జీవితాల్లో వెలుగులు వస్తాయని ఉద్యోగులు ఆశిస్తే.. ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేసిందని విమర్శించారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలన్నింటిపై కోతలు పెట్టి ఇబ్బందులు సృష్టిస్తోందన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల మెరుగైన వైద్యసౌకర్యాన్ని కూడా ప్రభుత్వం ఎత్తేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంటు అయ్యాక కొత్త రిక్రూట్‌మెంట్లు చేపట్టకుండా, ఉన్నవారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. కాలాన్ డ్రైవర్ల విధానం తీసుకురావడం సరైంది కాదన్నారు. తక్షణమే ఆర్‌టిసిలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఆర్‌టిసికి కొత్త బస్సులను కొనుగోలు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అద్దె బస్సులను తీసుకోవడం తగదన్నారు. అలాగే విద్యుత్ బస్సులను మొత్తం ప్రైవేట్‌వారికి ఇవ్వడం సరికాదన్నారు. ఆర్‌టిసి పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఐదుగురు మృతి

- అల్లూరిలో ఇద్దరు గిరిజనులు, అనకాపల్లిలో వృద్ధ దంపతులు మరణం
- శ్రీకాకుళంలో మరొకరు

ప్రజాశక్తి - అనంతగిరి (అల్లూరి సీతారామరాజు జిల్లా)

సోమన్న

రాజులమ్మ

నాగరాజు

చంద్రన్న

వడదెబ్బకు ఉమ్మడి విశాఖపట్నంలో నలుగురు, శ్రీకాకుళంలో ఒకరు మరణించారు. అల్లూరి జిల్లాలో ఇద్దరు గిరిజనులు, అనకాపల్లిలో వృద్ధ దంపతులు మృతిచెందారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని తుంగపేటకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఇలపండ శ్రీరామ్మూర్తి (43) విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సిరిపురంలో శుక్రవారం పనికి వెళ్లారు. పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై పడిపోయారు. సహచరులు శ్రీకాకుళంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

అల్లూరి జిల్లా అనంతగిరి మండలానికి చెందిన ఇద్దరు గిరిజనులు వడదెబ్బతో మరణించిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. అనంతగిరి పంచాయతీ పరిధి లక్ష్మీపురం గ్రామానికి చెందిన బడ్నాయిన చంద్రన్న (58) గురువారం ఉదయం తన పొలంలో పనులు ముగించుకుని సాయంకాలం ఇంటికి వచ్చారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కుప్పకూలి మృతిచెందారు. ఎగువశోభ పంచాయతీ పరిధి పొర్లుపొదర్ గ్రామానికి చెందిన సాగర సోమన్న (50) స్థానిక బాలికల పాఠశాల - 2లో కూలి పనికి వెళ్లారు. ఎండవేడిమికి తాళలేక అక్కడే కుప్పకూలిపోయారు. విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. పరిహారం అందించి తమను ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొంతలం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వడగాల్పులతో గురువారం సాయంత్రం చనిపోయారు.

అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లు పంపిణీ

- యువగళం పాదయాత్రలో లోకేష్ హామీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అనంతసాగరం బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో టిడ్కో ఇళ్లను పేదలకు పంపిణీ చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం నెల్లూరు జిల్లా అనంతసాగరం నుంచి మంచాలపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు, మీదుగా వెంకటగిరి నియోజవర్గంలోకి ప్రవేశించింది. అనంతసాగరంలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. 2024లో టిడిపిని గెలిపిస్తే ఆత్మకూరు రూపు రేఖలు మార్చుతానని హామీ ఇచ్చారు. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తి చేస్తామని, ఆత్మకూరు ఆస్పత్రిలో సిబ్బందిని భర్తీ చేసి, డ్వామా సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్క వైసిపి నేతనూ వదిలే ప్రసక్తే లేదని, అందరి పేర్లు ఎర్రబుక్‌లో రాస్తున్నానని, పార్టీ అధికారంలోకి వచ్చాక సినిమా చూపిస్తానని అన్నారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యే అయినప్పటికీ వెంకటేశ్వర్లురెడ్డి అనే వ్యక్తి రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. నివార్ తుపాన్ సమయంలో ఒకేసారి ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీరు వదిలి ఆత్మకూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు నగరంలో భారీ నష్టానికి వైసిపి కారణమైందని ఆరోపించారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని వైసిపికి చెందిన 60 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బహిరంగ చర్చకు సిద్ధం : యనమల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆదాయం, అప్పులపై ముఖ్యమంత్రి బహిరంగ చర్చకు వస్తే తాము సిద్ధమని గతంలోనే చెప్పామని, అందుకు కట్టుబడే ఉన్నామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. చర్చకు రమ్మని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు బయటకు రావడం లేదని, ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి వెళ్లిపోవడం సరికాదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయమంతా అప్పుల ద్వారానేనని, టిడిపి హయాంలో పెట్టుబడులు, పరిశ్రమల రాకతో ఆదాయం సమకూరితే, ప్రస్తుతం ప్రభుత్వం అప్పులపై ఆధార పడుతోందని తెలిపారు. ఐదేళ్ల టిడిపి పాలనలో రూ.1.86 లక్షల కోట్లు అప్పు చేయగా, వైసిపి నాలుగేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. టిడిపి ఐదేళ్లలో రూ.3 లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేసి, పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశామని పేర్కొన్నారు. పట్టిసీమతో సహా 32 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేశామని, అమరావతిలో రూ.2 లక్షల కోట్ల సంపదను సృష్టించామని అన్నారు. ఇప్పుడు చెత్తపన్ను, ఆస్తిపన్ను, మరుగుదొడ్ల పన్నులతో ప్రజల్ని వైసిపి ప్రభుత్వం పీల్చి పిప్పిచేస్తోందని యనమల ఆరోపించారు. విద్యుత్తు, ఆర్‌టిసి ఛార్జీలు పెంచి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంపై ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నిందలు వేస్తున్నారన్నారు.

ఎంపి కుటుంబ సభ్యుల కిడ్నాప్‌ను సకాలంలో ఛేదించాం

- డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నం వైసిపి ఎంపి ఎంవివి సత్యనారాయణ భార్య, కుమారుడు, ఆడిటర్ కిడ్నాప్ కేసులో పోలీసులు సకాలంలో స్పందించి కిడ్నాప్‌కు గురైనవారిని విడిపించినట్లు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కిడ్నాప్ ఘటనను రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యగా చూడొద్దని, పోలీస్‌శాఖ అప్రమత్తంగా వుండటం వల్లనే గంటల వ్యవధిలో ఈ కేసును ఛేదించగలిగామని అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నం జ్యోతి, ఆమె కుమారుడు శరత్, ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు కిడ్నాప్ వ్యవహారంలో నిందితులు రూ.1.75 కోట్ల నగదును వసూలు చేశారని తెలిపారు. కిడ్నాపర్లను అరెస్టు చేశాక, వారి నుంచి ఇప్పటివరకు రూ 86.5 లక్షలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ కేసులో ముగ్గురు నిందితులు హేమంత్, రాజేష్, సాయి కలిసి ఎంపి కుమారుడు శరత్ ఇంటికి వెళ్లి నిర్బంధించి ఇంట్లో వున్న రూ.15 లక్షలు తీసుకుని, బ్యాంకు ఖాతా నుంచి మరో రూ.60 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత శరత్ ద్వారానే తల్లి జ్యోతిని, ఆడిటర్ వెంకటేశ్వరరావును రప్పించి కోటి రూపాయలను రాబట్టారన్నారు. మొత్తం రూ.1.75 కోట్లను తీసుకున్నారని డిజిపి తెలిపారు. డబ్బు కోసమే నిందితులు ఈ కిడ్నాప్ చేశారన్నారు. కిడ్నాప్ సమాచారం అందగానే పోలీసులు ఈ కేసును ఛేదించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. మొదట కిడ్నాపర్లు రుషికొండ ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం తెలిసిన వెంటనే వారిని వెంబడించారు. ఎంపి భార్య, కుమారుడు, ఆడిటర్‌ను తీసుకుని వారు కారులో పరారయ్యేందుకు ప్రయత్నించారని తెలిపారు. పద్మనాభం ప్రాంతంలో కిడ్నాపర్ల కారు మరమ్మతుకు గురవ్వడంతో కిడ్నాప్ చేసిన ముగ్గుర్నీ అక్కడే వదిలేసి పరారయ్యారని డిజిపి పేర్కొన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. గంటల వ్యవధిలోనే కిడ్నాపర్లను పట్టుకోవడమే కాదు.. వారి నుంచి రూ.85 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. హేమంత్‌కు నేర చరిత్ర వుందని తెలిపారు. కిడ్నాపర్లు కట్టేసి కొట్టడంతోపాటు కత్తి చూపి చంపుతామని బెదిరించారని, నిందితులపై పిడి యాక్టును ప్రయోగిస్తున్నట్లు తెలిపారు.

టెండర్లకే పరిమితం

- ప్రారంభం కాని హార్బర్ నిర్మాణ పనులు
- రాజయ్యపేట, దొండవాక ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు భూ సమస్య

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

రాజయ్యపేటలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు ప్రతిపాదించిన ప్రాంతం

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక తీరంలో ఫిషింగ్ హార్బర్, నక్కపల్లి మండలం రాజయ్యపేట, దొండవాక తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పనులు ముందుకుసాగడం లేదు. రూ.353 కోట్లతో 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించతలపెట్టిన ఫిషింగ్ హార్బర్‌కు టెండర్ల ప్రక్రియ పూర్తయినా పనులు ప్రారంభం కాలేదు. హార్బర్‌కు అవసరమైన 30 ఎకరాలను ఎపి మారిటైం బోర్డుకు రెవెన్యూ అధికారులు అప్పగించారు. రాజయ్యపేట వద్ద రూ.27 కోట్లు, దొండవాక వద్ద రూ.25 కోట్లతో నిర్మించతలపెట్టిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు ఐదెకరాల చొప్పున భూమి అవసరం. ఈ భూమి కోసం రెవెన్యూ అధికారులు కొంతకాలంగా అన్వేషిస్తున్నారు. రాజయ్యపేట, దొండవాక వద్ద రాష్ట్ర ప్రభుత్వ భూమి లేకపోవడంతో అటవీ శాఖ పరిధిలోని భూమిని డీ నోటిఫై చేయాల్సి ఉంది. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు భూమి అప్పగించే విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ కలిసి ముందుకు నడిస్తే తప్ప, ఈ వ్యవహారం కొలిక్కివచ్చేలా లేదు. సముద్రంలో చేపల వేటకు వెళ్తున్న మత్స్యకారులకు హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఎంతో దోహదపడనున్నాయి. కాకినాడ నుంచి విశాఖ మధ్య హార్బర్ లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో బోట్లు ల్యాండింగ్ చేసే అవకాశం లేదు. హార్బర్ పూర్తయితే 700 నుంచి వెయ్యి వరకు మెకనైజ్డ్ బోట్లు సురక్షితంగా పెట్టుకొనే అవకాశముంటుంది. మార్కెట్ సౌకర్యం, మౌలిక వసతులు కలగనున్నాయి. రాజయ్యపేట, దొండవాక వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు పూర్తయితే 700 చొప్పున మోటరైజ్డ్ బోట్లు పెట్టుకొనే అవకాశం ఏర్పడుతుంది. వేట చేసుకొని తెచ్చిన చేపలను మార్కెట్ చేసుకొనే సౌలభ్యం పెరుగుతుంది. సముద్ర తీరంలో రసాయన పరిశ్రమల ఏర్పాటుతో చేపల ఉత్పత్తిలేక బతుకుదెరువు కోసం మత్స్యకారులు వలస వెళ్తున్నారు. వీటి నిర్మాణం పూర్తయితే సముద్రం లోపలకు వేటకు వెళ్లే అవకాశం ఉంటుంది. హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పరిస్థితి ఇలా ఉంటే... రెండో దశలో ఆరు కోట్ల రూపాయలతో ముత్యాలమ్మపాలెం వద్ద నిర్మించతలపెట్టిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు ఇంకా ప్రతిపాదన దశలోనే ఉంది. ఇది కూడా కార్యరూపం దాలిస్తే 300 బోట్లు పెట్టుకొని వేటకు వెళ్లే అవకాశం మత్స్యకారులకు కలగనుంది. 73 కిలోమీటర్ల తీర ప్రాంతంలోని పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల్లోని 20 వేల మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

'గోవిందరాజస్వామి' సమీపంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్

తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గోవిందరాజస్వామి ఆలయం సమీపంలోని లావణ్య ఫొటో ఫ్రేమ్ వర్క్స్ దుకాణంలో విద్యుదాఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసిపడడంతో ఆలయ యాత్రికులు, దుకాణాదారులు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. భవనం ముందున్న ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. పరిసర ప్రాంతాల్లోని షాపులన్నీ మూసివేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో దాదాపు రూ.50 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రైతు సమస్యల పరిష్కారానికి 30న విజయవాడలో మహాధర్నా

- ఎపి రైతు సంఘం పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఈ నెల 30న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎపి రైతు సంఘం అధ్యక్షులు వి కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు కేశవరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు తెలిపారు. గతేడాది అకాల వర్షాలతో నష్టపోయిన రైతుందరికీ పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. విత్తనం నుంచి విక్రయం వరకు అన్నీ రైతు భరోసా కేంద్రాలే చూసుకుంటాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మిల్లర్లు, వ్యాపారస్తుల పెత్తనమే సాగుతోందన్నారు. పండించిన ధాన్యాన్ని రైతులు మద్దతు ధరలకైనా అమ్ముకోలేకపోయారన్నారు.

ఈనెల 26న జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌బికె సెంటర్లు, గ్రామ సచివాలయాల ముందు రైతులను సమీకరించి స్థానికంగా ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గతేడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ అధిక వర్షాలకు లక్షల ఎకరాల్లో పత్తి, మిర్చి, మొక్కజొన్న, పొగాకు వంటి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, గతానుభవాల దృష్ట్యా ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.10 వేలు, వాణిజ్య పంటలకు రూ.25 వేలకు పెంచాలన్నారు. పోలవరంతో సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులనూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తెలంగాణ ప్రభుత్వంతో ఉన్న సమస్యలను చర్చల ద్వారా సత్వరమే పరిష్కరించాలని ఎపి రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. ప్రాథమిక సహకార పరపతి సంఘాలు రైతుల ప్రయోజనాల కోసం రైతులు నడుపుకునే సంఘాలు, సహకార సంఘాలు (పిఎసిఎస్)లో ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు వాణిజ్య సంస్థలకు అవకాశం ఇవ్వడం సరైంది కాదన్నారు. సహకార సంఘాలు రైతులకు అందుబాటులో లేకుండా పోతాయని పేర్కొన్నారు. చుక్కల భూములు సాగుచేసుకుంటున్న పేద రైతులందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. దేవాదాయశాఖ జారీ చేసిన జిఓలు 425, 79, 102లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వడ్డీ రాయితీ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై ఉపా కేసును ఉపసంహరించుకోవాలి

- వామపక్షాలు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వానికి సరైన సూచనలు చేస్తూ, అభ్యుదయ భావాలతో రాష్ట్ర, దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌కు మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశద్రోహం కేసును బనాయించడాన్ని వామపక్ష పార్టీలు ఖండించాయి. తక్షణమే ఈ కేసును ఉపసంహరించుకోవాలని ఆ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు వై సాంబశివరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు మూర్తి, ఎస్‌యుసిఐసి నాయకులు అమర్‌నాథ్, ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు శుక్రవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. ప్రొఫెసర్‌గా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి రిటైర్డ్ అయిన తరువాత కూడా ప్రొఫెసర్ హరగోపాల్ ప్రజాసేవలో వున్నారని తెలిపారు. ఉపాధి, తాగునీరు, భూ సమస్యలు, దళిత, గిరిజనులపై దాడులు తదితర అంశాలపై స్పందిస్తూ సమావేశాలు, సెమినార్లు పెడుతూ ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. 2022 ఆగస్టు 19న ములుగు జిల్లా తడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ప్రసాద్‌తో 50 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు ప్రకటించి, 44వ వ్యక్తిగా హరగోపాల్ పేరు చేర్చి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఈ సమావేశంలో చర్చించారనే నెపంతో 150 మందిపై దేశద్రోహం కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేశారని డైరీల్లో పేర్లు ఉన్నాయని దేశద్రోహం కింద కేసులు నమోదు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు అభిశంసించిన దేశద్రోహ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్, ఇతరులపై పెట్టిన దేశద్రోహం కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ చర్యను నిరసించాలని వామపక్ష పార్టీలు కోరాయి.

బంధువుల అంతిమయాత్రకు వచ్చి.. విద్యుదాఘాతంతో ముగ్గురు దుర్మరణం

ప్రజాశక్తి - కుప్పం (చిత్తూరు)

దూరపు బంధువు అంత్యక్రియలకు వచ్చి విద్యుదాఘాతంతో ముగ్గురు మృతిచెందారు. పాడె మోస్తున్న సందర్భంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. తంబిగానిపల్లి గ్రామం ఎస్‌టి కాలనీకి చెందిన రాణెమ్మ (70) వయోభారంతో శుక్రవారం మృతిచెందారు. ఆమె అంత్యక్రియల్లో దూరపు బంధువులైన రవీంద్ర (37), మునెప్ప (42), తిరుపతి రావు (36) పాడె మోశారు. శ్మశానానికి వెళ్లే మార్గంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతుండడంతో ఇనుపరాడ్లతో తయారు చేసిన రెడీమేడ్ పాడె ఫ్రేమ్ తగిలి విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలో కింద పడిపోయారు. స్థానికులు వెంటనే కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విద్యుత్ తీగలు నేలకు అందేలా ఉండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు వాపోయారు. నియోజకవర్గ పర్యటన ముగించుకుని వెళుతున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విషయం తెలుసుకుని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలన్న నిర్ణయాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విశాఖపట్నం మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి అప్పలరాజు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 806వ రోజుకు చేరుకున్నాయి. శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కర్మాగారాన్ని ప్రయివేటుకు అమ్మేయాలని చూడడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి బి చిరంజీవి, నాయకులు వి రమణ పాల్గొన్నారు.

పంచాయతీలలో సకాలంలో నిధులివ్వాలి

- రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపారావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు డిమాండ్ చేశారు. గుంటూరులోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు ఇంతవరకు పంచాయతీలకు జమకాలేదన్నారు. ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ వ్యవస్థని సర్వనాశనం చేశారన్నారు. నిధులు ఇవ్వకపోతే సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి నెలకొందని హెచ్చరించారు. 15 ఆర్థిక సంఘం నిధుల విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి తాత్సారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో కలిసి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని కోరినా స్పందన లేదని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పంచాయతీలలో వేసవి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. తమకు సంబంధం లేదన్నట్టుగా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే త్వరలో ఆందోళనకు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, సర్పంచుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు ముప్పాళ్ళ మనోహర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

గిరిజనులకు వెదురు కష్టాలు

- అడవిలోకి అనుమతించని అటవీ శాఖాధికారులు
- బిజెపి సర్కార్ నిర్ణయంతో విలీన గ్రామాల ప్రజలపై ఆంక్షలు

గిరిజనులు అల్లిన బుట్ట, చాట

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వెదురుతో బుట్టలు అల్లి వాటిని వారపు సంతల్లో విక్రయించి జీవనోపాధి పొందుతున్న విలీన మండలాల్లోని గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా కష్టాలు వచ్చి పడ్డాయి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు చేసి రిజర్వు ఫారెస్టు, సోషల్ ఫారెస్టుగా అడవిని విభజించింది. దీంతో, అప్పటి నుంచి వెదురు కోసం గిరిజనులను రిజర్వు ఫారెస్టులోకి వెళ్లనీయకుండా అటవీ శాఖాధికారులు అడ్డుకుంటున్నారు. వెదురు కోసం గిరిజనులు అడవిలోకి వెళ్తే వారి వద్ద వ్యవసాయ, ఇతర పరికరాలను లాగేసుకుంటున్నారు. కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. దీంతో, విలీన మండలాల్లోని గిరిజనులకు ఉపాధి కరువవుతోంది. పొట్ట నింపుకోవడానికి కూలి పనులకు వెళ్లాల్సి వస్తోంది. కూలి పనులు సరిగా దొరక్క తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు, విఆర్.పురం, కూనవరం మండలాల్లో వెదురు బుట్టలు అల్లే గిరిజన (కొండరెడ్లు) కుటుంబాలు ఉన్నాయి. కూటూరు, గుట్ట, వేకలోద్ది, బందరుగూడెం, టేకులూరు, ఉల్లెట్టువాడ, చదలవాడ, తులసిపాక, ఏరువాడ, విద్యానగరం, ఎర్రగొండ పాకల, ఉప్పనపల్లి, ఉప్పనపల్లిగట్టుల వీరు ఎక్కువగా ఉన్నారు. బుట్టలు, చాటలు, చాపలు, ధాన్యం నిల్వ చేసుకునే గాదెలు, ఇంటి ఆవరణలో నిలిపే తడికెలు, ఉల్లి, ఎండు చేపల నిల్వలకు బుట్టలు అల్లుతుంటారు. వాటిని వారపు సంతల్లో విక్రయించి జీవనోపాధి పొందుతున్నారు. పెద్ద గంపను రూ.200కు, చిన్న గంపను రూ.80, తమలపాకు గంపను రూ.50, కోడి గంపను రూ.300 నుంచి సైజును బట్టి రూ.500కు అమ్ముతున్నారు. అడవికి వెళ్లి వెదురు తెచ్చుకుని బుట్టలు అల్లుతుండేవారమని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేకపోవడంతో రైతుల నుంచి వెదురు కొనుగోలు చేయాల్సి వస్తోందని గిరిజనులు తెలిపారు. రైతులు కూడా ఇటీవల వెదురు సాగు నిలిపివేశారని, దీంతో, వెదురు దొరకడం మరింత కష్టంగా మారిందని, వ్యాపారుల వద్ద అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. వ్యాపారులు ఒక్కో వెదురును రూ.90 నుంచి 120 విక్రయిస్తున్నారని, అదే రైతుల దగ్గర అయితే రూ.30 నుంచి 40కే లభించేదని గిరిజనులు చెబుతున్నారు. అడవిలోని వెదురును తీసుకెళ్లడానికి అవకాశం కల్పిస్తే పెట్టుబడి ఖర్చు నుంచి తమకు ఊరట లభిస్తుందని, వినియోగదారులకు ధర తగ్గుతుందని అంటున్నారు.

వెదురుకు పెరిగిన డిమాండ్

ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో నెలలో ఒక్కసారి మాత్రమే వెదురు వస్తోంది. దీంతో, కొద్దిపాటి వస్తువులనే గిరిజనులు తయారు చేయగలుగుతున్నారు. మిగిలిన రోజులు కూలి పనులకు వెళ్తున్నారు. గతంలో మామిడి కాయలను ఇతర ప్రాంతాలకు ఎగుమతికి వెదురు బుట్టలు ఉపయోగించేవారు. వీటి ధర పెరగడంతో ప్రస్తుతం ప్లాస్టిక్ ట్రేలల్లో మామిడి కాయలు ఎగుమతి చేస్తున్నారు. దీంతో, గిరిజనులు అల్లుతున్న వెదురు బుట్టలకు గిరాకీ పూర్తిగా పడిపోయింది. తమలపాకుల గంప, కోడి గంపలకూ గిరాకీ తగ్గింది. ఎవరైనా అడిగితేగానీ తయారు చేయడం లేదని గిరిజనులు చెబుతున్నారు.

సమస్య పరిష్కరించాలి

వెదురు కోసం చాలా కష్టాలు పడుతున్నాం. అటవీ శాఖాధికారులు ఇబ్బంది పెడుతున్నారు. గతంలో రైతుల నుంచి వెదురు కొనుగోలు చేసేవాళ్లం. గిట్టుబాటు కాక రైతులు వెదురు సాగు బాగా తగ్గించేశారు. వెదురు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అటవీ శాఖాధికారులు, సిబ్బంది దాడులు ఆపాలి.

-పదం దూల, జగ్గారం, ఎటపాక మండలం

అనుమతి ఇవ్వాలి

అడవిలోని వెదురుకు తెచ్చుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. వెదురు ఉంటే మాకు ప్రతిరోజూ పనులు ఉంటాయి. తెలియని కూలి పనులకు వెళ్లి ఏమీ చేయలేకపోతున్నాం. అవి కూడా రోజూ ఉండడం లేదు. గిరిజన కుటుంబాల వెదురు కష్టాలను ప్రభుత్వం తీర్చాలి.

-కాంతారావు, శ్రీరాంగిరి, విఆర్.పురం మండలం

నీరులేక ఎండిపోతున్న నారుమళ్లు

సాగునీరు అందించండి : ఎపిరైతు సంఘం

ఎండిపోయిన నారుమడిని పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - దెందులూరు (ఏలూరు జిల్లా)

నీరు లేక ఎండిపోతున్న ఖరీఫ్ నారుమళ్లకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దెందులూరు మండలంలోని కొవ్వలి, ఉండ్రాజవరం గ్రామాల్లో రైతు సంఘం నాయకులు శుక్రవారం పర్యటించారు. ఏలూరు గోదావరి కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను, సాగునీరు అందక ఎండిపోతున్న నారుమళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ నెల ఒకటో తేదీన గోదావరి ప్రధాన ఏలూరు కాలువకు సాగునీరు విడుదల చేయడంతో రైతులు సాగుకు సమాయత్తమయ్యారని తెలిపారు. కొద్దిమంది రైతులు నారుమళ్లు సైతం పోశారని తెలిపారు. ఏలూరు కాలువలో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో శివారు ప్రాంత భూములకు సాగునీరు అందకపోవడంతో నారుమళ్లు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జలవనరుల శాఖ అధికారులు ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల సాగునీరు అందక రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి సున్నా వెంకటరావు, బుర్ల రామకృష్ణ, కె.నందకుమార్, సున్నా నాగేంద్ర పాల్గొన్నారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610//24/25

BGRR/PvtSale/2023-24 NOTICE FOR PRIVATE SALE OF GOLD 16/06/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 30-06-2023 as shown below:

Br. Guntur: D.No.6-14-36, 14Th Lane, 1st Cross, Arundel Pet, Guntur, Andhra Pradesh, 522 002, Ph:0863-2332277:-
16716400060276,16716400064633,16716400065820.

Bangalore 16-06-2023 Vice President & Zonal Head

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి-400051 కార్పొరేట్ ఆఫీస్: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఎ.కె. వైద్య మార్గ్, మలద్ (ఈ), ముంబయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.
దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇక్కడ నిర్వహించబడుతుంది:-

తేది: 26-జూన్-2023 & 27-జూన్-2023 & 28-జూన్-2023 & 30-జూన్-2023
సమయం: ఉ.11.00 గం.లకు ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షీదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	బరువు (గ్రాములలో)	వేలం తేది
GLN2389233	కోటేకల్ మహమ్మద్ గౌస్	ఆంధ్ర	విజయవాడ	ఆదోని	33.10	30-Jun-23
GLN2594693	సంగిపోగుల వీరేష్	ఆంధ్ర	విజయవాడ	ఆదోని	36.90	30-Jun-23
GLN2554524	కమల	ఆంధ్ర	విజయవాడ	అమలాపురం	11.50	26-Jun-23
GLN2535240	కొండపల్లి శ్రీనివాస్	ఆంధ్ర	విజయవాడ	అమలాపురం	14.60	26-Jun-23
GLN2380442	మెట్టి రాజకుమార్	ఆంధ్ర	విజయవాడ	అమలాపురం	33.10	26-Jun-23
GLN2332735	బోధ అరుణ	ఆంధ్ర	విజయవాడ	అనకాపల్లి	98.00	27-Jun-23
GLN2326962	కంద్రేగుల నీలకంఠేశ్వర పవన్	ఆంధ్ర	విజయవాడ	అనకాపల్లి	8.50	27-Jun-23
GLN2505183	పాపినేడి రాఘవేంద్రరావు	ఆంధ్ర	విజయవాడ	అరండల్‌పేట	25.70	28-Jun-23
GLN2440055	షేక్ బషీర్	ఆంధ్ర	విజయవాడ	అరండల్‌పేట	11.50	28-Jun-23
GLN1858896	జద్దు అనిల్ కుమార్	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	7.90	26-Jun-23
GLN2249069	కమ్ముల లోకేష్	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	32.20	26-Jun-23
GLN2354992	మురళీ దాసరిం	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	11.60	26-Jun-23
GLN2410747	నడింపల్లి వెంకట సత్య సూర్యనారాయణ రాజు	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	38.70	26-Jun-23
GLN2465580	నెల్లూరి చంద్రశేఖర్	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	10.90	26-Jun-23
GLN2591633	శ్రీనివాసరాజు ముదునూరి	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	54.30	26-Jun-23
GLN2591686	శ్రీనివాసరాజు ముదునూరి	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	12.90	26-Jun-23
GLN2352205	వీర్లగడ్డ ప్రతాప్ సోమేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	22.80	26-Jun-23
GLN2547601	వెలగన దుర్గారావు	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	24.00	26-Jun-23
GLN2599139	వడ్ల విజయ్‌కుమార్	ఆంధ్ర	విజయవాడ	కడప	25.90	30-Jun-23
GLN2220809	గాంధారి రఘునాథ్	ఆంధ్ర	విజయవాడ	దానవాయిపేట	11.10	26-Jun-23
GLN2399458	గాంధారి రఘునాథ్	ఆంధ్ర	విజయవాడ	దానవాయిపేట	64.70	26-Jun-23
GLN2311536	కంద్రకోట సత్యనారాయణ మూర్తి	ఆంధ్ర	విజయవాడ	దానవాయిపేట	44.50	26-Jun-23
GLN2407996	కొనల వీర రాఘవరెడ్డి	ఆంధ్ర	విజయవాడ	దానవాయిపేట	477.00	26-Jun-23
GLN2608142	ఎ. ప్రతిమ	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	35.40	27-Jun-23
GLN2578446	చేకూరి కిరణ్‌కుమార్	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	18.00	27-Jun-23
GLN2502610	దులి ప్రకాష్	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	20.20	27-Jun-23
GLN2572639	పెరపు చైతన్య	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	34.00	27-Jun-23
GLN2582516	సిగలపల్లి లలిత	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	81.80	27-Jun-23
GLN2444310	సిరపనశెట్టి దుర్గా భవాని	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	34.20	27-Jun-23
GLN2590609	వాసిరెడ్డి పావని	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	60.50	27-Jun-23
GLN2574549	గర్రె పవన్‌కుమార్	ఆంధ్ర	విజయవాడ	గిద్దలూరు	30.60	28-Jun-23
GLN2565551	పలగుల్ల మాధవి	ఆంధ్ర	విజయవాడ	గిద్దలూరు	105.90	28-Jun-23
GLN2579558	చింతపల్లి సత్యనారాయణ	ఆంధ్ర	విజయవాడ	కాకినాడ	7.95	26-Jun-23
GLN2580939	చిన్న సూర్యప్రకాష్	ఆంధ్ర	విజయవాడ	కర్నూలు	58.20	28-Jun-23
GLN2467414	మోచి రామ్ శ్రీరామ్	ఆంధ్ర	విజయవాడ	కర్నూలు	33.40	28-Jun-23
GLN2418146	చెన్నూరి మురళీ ప్రసాద్	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	10.70	28-Jun-23
GLN2484662	దయల విద్యాసాగర్	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	27.20	28-Jun-23
GLN2315168	పింజర్ల కాశీవిశ్వనాథ్	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	10.90	28-Jun-23
GLN2304854	వేలిశెట్టి జోగారావు	ఆంధ్ర	విజయవాడ	లలితానగర్	11.50	27-Jun-23
GLN2529670	బండమీదపల్లి మహమ్మద్ యూనిస్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	68.30	30-Jun-23
GLN2574013	గడ్డం ఈశ్వర్ నాయక్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	27.90	30-Jun-23
GLN2571604	పి.సతీష్ నాయక్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	59.10	30-Jun-23
GLN2373534	పెనుపోలు నేత్రవతి	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	135.30	30-Jun-23
GLN2461867	రాజమండ్రి చంద్రశేఖర్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	57.20	30-Jun-23
GLN2573220	ఎస్.కరీముల్ల	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	60.50	30-Jun-23
GLN2481400	ఎస్.మహమ్మద్ తోహెర్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	50.50	30-Jun-23
GLN2378432	శ్రీశైలం నవీన్ గౌడ్	ఆంధ్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	35.10	30-Jun-23
GLN2240094	సయ్యద్ సద్దామ్ హుస్సేన్	ఆంధ్ర	విజయవాడ	మార్కాపురం	52.90	28-Jun-23
GLN2386038	అంగిరేకుల కోటేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	72.60	28-Jun-23
GLN2231913	బోడ గిరిష్ కుమార్	ఆంధ్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	20.30	28-Jun-23
GLN1831615	చింతల రుషికేశవరావు	ఆంధ్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	58.90	28-Jun-23
GLN2494274	గోకుల కుతాటి	ఆంధ్ర	విజయవాడ	నందిగామ	12.00	28-Jun-23
GLN2383127	షేక్ నుస్రత్ అలి	ఆంధ్ర	విజయవాడ	నందిగామ	32.30	28-Jun-23
GLN2399289	పెర్ల లక్ష్మయ్య	ఆంధ్ర	విజయవాడ	నరసరావుపేట	36.10	28-Jun-23
GLN2590965	షేక్ ఫాతిమా	ఆంధ్ర	విజయవాడ	నరసరావుపేట	31.40	28-Jun-23
GLN2226409	గట్టు రాధ	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	106.56	14-Jun-23
GLN2515278	కె. ప్రవీణ్‌కుమార్	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	27.50	30-Jun-23
GLN2581756	కె. మునిరాజ	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	10.00	30-Jun-23
GLN2536410	కడియం దయాకర్ ఆచారి	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	10.10	30-Jun-23
GLN2583892	కమతం మాధవి	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	18.20	30-Jun-23
GLN2601280	కమతం మాధవి	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	15.40	30-Jun-23
GLN2589044	ఎల్ దేవి	ఆంధ్ర	విజయవాడ	పాపానాయుడు పేట	24.00	30-Jun-23
GLN2497040	దట్టి శంకరరావు	ఆంధ్ర	విజయవాడ	పార్వతీపురం	22.90	27-Jun-23
GLN2583183	రెడ్డి వారి సోమి రెడ్డి	ఆంధ్ర	విజయవాడ	పెనుకొండ	58.90	30-Jun-23
GLN2540870	శివగణేషన్ ఎమ్	ఆంధ్ర	విజయవాడ	పెనుకొండ	9.80	30-Jun-23
GLN2566870	సయ్యద్ ఏజాజ్	ఆంధ్ర	విజయవాడ	పెనుకొండ	10.20	30-Jun-23
GLN2464932	కొర్ర సురేంద్ర నాయక్	ఆంధ్ర	విజయవాడ	పుంగనూరు	8.80	30-Jun-23
GLN2586804	పి.రామాంజులు	ఆంధ్ర	విజయవాడ	పుంగనూరు	30.30	30-Jun-23
GLN2596883	జలెం రాజేష్	ఆంధ్ర	విజయవాడ	రాంనగర్	24.00	27-Jun-23
GLN2217860	సయ్యద్ ఖలీల్ అహ్మద్	ఆంధ్ర	విజయవాడ	రాంనగర్	16.80	27-Jun-23
GLN2360355	చింతపల్లి శ్యామల జయకుమారి	ఆంధ్ర	విజయవాడ	రావులపాలెం	47.50	26-Jun-23
GLN2421606	నరేష్ పోలబత్తుల	ఆంధ్ర	విజయవాడ	రావులపాలెం	7.30	26-Jun-23
GLN2571850	బి.ఖాదర్‌వలి	ఆంధ్ర	విజయవాడ	రొంపిచెర్ల	114.60	30-Jun-23
GLN2573697	చిత్తూరు నాగరాజ	ఆంధ్ర	విజయవాడ	రొంపిచెర్ల	45.10	30-Jun-23
GLN2571791	షేక్ ఇర్ఫాన్	ఆంధ్ర	విజయవాడ	రొంపిచెర్ల	51.00	30-Jun-23
GLN2525189	దుగ్గెం మోసెస్ బాబు	ఆంధ్ర	విజయవాడ	సత్యనారాయణపురం	31.30	28-Jun-23
GLN2206330	రాజ సాగి ఎన్‌వివిఎస్‌ఎన్ రాజు	ఆంధ్ర	విజయవాడ	సీతమ్మధార	300.20	27-Jun-23
GLN2516559	సి. స్వర్ణలత	ఆంధ్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	43.00	30-Jun-23
GLN2567645	పెరల ముని రామయ్య	ఆంధ్ర	విజయవాడ	శ్రీకాళహస్తి	126.40	30-Jun-23
GLN2557550	అల్లం మణికంఠ	ఆంధ్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	18.00	26-Jun-23
GLN2564980	మొగులూరి జోసెఫ్	ఆంధ్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	16.50	26-Jun-23
GLN2204082	ఎర్రం శెట్టి వీర స్వామి నాయుడు	ఆంధ్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	9.10	26-Jun-23
GLN2316583	అనిల్ కుమార్ గోటేటి	ఆంధ్ర	విజయవాడ	తణుకు	40.80	26-Jun-23
GLN2505497	దుర్గా వైశాలి	ఆంధ్ర	విజయవాడ	తణుకు	16.20	26-Jun-23
GLN2451435	జుతిగ శ్రీనివాసులు	ఆంధ్ర	విజయవాడ	తణుకు	7.40	26-Jun-23
GLN2565271	కొరమాటి కొండలరావు	ఆంధ్ర	విజయవాడ	తణుకు	11.10	26-Jun-23
GLN2489372	కొత్త దినేష్ సాయి ప్రభు దత్త	ఆంధ్ర	విజయవాడ	తణుకు	23.70	26-Jun-23
GLN2525512	పున్నం వీరవాణి	ఆంధ్ర	విజయవాడ	తణుకు	149.60	26-Jun-23
GLN2338750	వెంకట రాంబాబు బరిక	ఆంధ్ర	విజయవాడ	తణుకు	8.90	26-Jun-23
GLN2520430	విశ్వేశ్వరరావు చల్లా	ఆంధ్ర	విజయవాడ	తణుకు	7.00	26-Jun-23
GLN2525676	విశ్వేశ్వరరావు చల్లా	ఆంధ్ర	విజయవాడ	తణుకు	14.70	26-Jun-23
GLN2594375	మొవ్వ ప్రతాప్	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	55.80	28-Jun-23
GLN2577690	పఠాన్ గౌస్ మొహిద్దీన్	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	53.50	28-Jun-23
GLN2577840	పఠాన్ గౌస్ మొహిద్దీన్	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	39.90	28-Jun-23
GLN2549790	మీసాల దివ్య	ఆంధ్ర	విజయవాడ	విజయనగరం	61.10	27-Jun-28
GLN2584069	చింటు రాజేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	వాల్టేర్	35.60	27-Jun-28

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు. వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు. వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్., ఫోన్-9160017918

19న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల : సెప్టెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటాను జూన్ 19న విడుదల చేయనున్నారు. 'తిరుపతి బాలాజీ' వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జూన్ 19న ఉదయం 10 గంటల నుంచి 21 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవా టికెట్లను జూన్ 22న ఉదయం 10 గంటలకు, సెప్టెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ కోటాను, వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22న మధ్యాహ్నం 3 గంటలకు, సెప్టెంబర్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను జూన్ 22న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టిటిడి పేర్కొంది.

అసైన్డ్ భూములపై సిఫార్సులను ఆమోదించొద్దు

- మంత్రి ధర్మానను కోరిన వ్యకాస నాయకులు

రెవెన్యూ మంత్రి ధర్మానతో చర్చిస్తున్న వ్య.కా.స నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

అసైన్డ్ భూముల విషయంలో మంత్రులు, అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించొద్దని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కోరారు. పెద్దపాడులోని క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును శుక్రవారం కలిసి ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. దళితులు, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను తిరిగి పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని, కేబినెట్‌లో ఈ సిఫార్సులను తిరస్కరించాలని, 9/77 అసైన్డ్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. 2005లో కోనేరు రంగారావు భూ కమిటీ కూడా భూ బదలాయింపు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నివేదిక ఇచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రజాసంఘాలు, ప్రజల అభిప్రాయం మేరకే ప్రభుత్వం చట్టాలు చేస్తుందని, పేదలకు అన్యాయం జరగకుండా చూస్తామని, చట్టం అమలుకు ప్రభుత్వపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు ఈశ్వరమ్మ ఉన్నారు.

రాష్ట్రంలో కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్‌కు అవకాశాలు

- సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలున్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రసాయన, పెట్రో కెమికల్స్‌శాఖ కార్యదర్శి అరుణ్‌బరోకతో కూడిన అధికారుల బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం 640 చదరపు కిలోమీటర్లతో కూడిన పెట్రోలియం, కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌ను కలిగి, దేశంలో నాలుగో రాష్ట్రంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చేవారికి అవాంతరాలు లేని వ్యాపార వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు సిఎస్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో కెమికల్ ఇండస్ట్రీ ప్రధాన భాగస్వామి అయ్యేందుకు ఉన్న అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఏర్పాటవుతున్న వివిధ ఇండస్ట్రియల్ పార్కులు, పరిశ్రమల సంబంధిత క్లస్టర్ల గురించి అరుణ్‌బరోక బృందానికి సిఎస్ జవహర్‌రెడ్డి వివరించారు.

అరుణ్‌బరోక మాట్లాడుతూ.. రసాయన ఉత్పత్తుల తయారీలో దేశం ప్రపంచంలోనే 6వ స్థానంలో, ఆసియా ఖండంలో 3వ పెద్ద దేశంగా నిలిచిందని చెప్పారు. ప్రపంచంలో కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ శాఖ కార్యదర్శి ఉత్పత్తిలో దేశం వాటా 178 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2025 నాటికి 300 బిలియన్ డాలర్లకు చేరేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో జరిగే మూడో ఎడిషన్ ఆఫ్ ఇండియా గ్లోబల్ కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్స్ సమ్మిట్‌లో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర కార్యదర్శి అరుణ్‌బరోకా కోరారు. విశాఖపట్నం, నెల్లూరులో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) ఇన్‌స్టిట్యూట్ ల ఏర్పాటుపై సిఎస్ జవహర్‌రెడ్డితో అరుణ్‌బరోక విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశంలో ఎపిఐఐసి అండ్ ఎమ్‌డి పరిశ్రమలశాఖ కమిషనరు, ఎపి మారిటోరియం బోర్డు సిఇఒ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ పాల్గొన్నారు.

ఒరాకిల్‌లో మళ్లీ ఉద్యోగులపై వేటు..!

న్యూఢిల్లీ : టెక్ దిగ్గజం ఒరాకిల్ మరోమారు ఉద్వాసనలకు పాల్పడనుందని తెలుస్తోంది. ఈసారి హెల్త్ యూనిట్‌లో ఉద్యోగులను ఇంటికి పంపించనున్నట్లు రిపోర్టులు వచ్చాయి. అదే విధంగా కొత్తగా ఆఫర్ చేసిన నూతన నియామకాలను నిలిపివేసింది. 2021 డిసెంబర్‌లో ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్స్ కంపెనీ సెర్నెర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన అనంతరం హెల్త్ యూనిట్‌లో ఉద్వాసనలకు పాల్పడుతోంది. రోగుల ఆరోగ్య సమాచారాన్ని నిర్వహించేందుకు అమెరికా ప్రభుత్వ కాంట్రాక్టును సెర్నెర్ దక్కించుకోగా, సెర్నెర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో పలువురు రోగులపై ప్రభావం పడటంతో ఈ ఒప్పందం నిలిచిపోయింది. దీంతో ఉద్యోగులను ఇంటికి పంపించాలని భావిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఒరాకిల్ సుమారు 3,000 మంది ఉద్యోగులను తొలగించింది.

లక్ష కోట్ల వ్యాపారం లక్ష్యం

- రామ్‌దేవ్ బాబా వెల్లడి

న్యూఢిల్లీ : యోగా గురువు రామ్‌దేవ్ బాబా ఆధ్యాత్మికం కంటే వ్యాపారంలో దూసుకుపోవాలని భావిస్తున్నట్లు ఉన్నారు. పతాంజలి గ్రూప్ వివిధ ఆఫర్లతో అన్ని వర్గాల వినియోగదారులకు చేరువకావడంతో వచ్చే ఐదేళ్లలో రూ.1లక్ష కోట్ల టర్నోవర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రామ్‌దేవ్ బాబా అన్నారు. పతాంజలి ఫుడ్స్ (ఇంతక్రితం రుచి సోయా) వ్యాపారాన్ని రూ.45,000- రూ.50,000కు చేర్చడం ద్వారా ఈ మైలురాయిని చేరుకోవాలని నిర్దేశించుకున్నామన్నారు. దేశీయ మార్కెట్‌లోని బహుళజాతి కంపెనీలకు సవాలు విసురుతూ పతంజలి భారతదేశంలో స్వావలంబనపై దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం పతంజలి గ్రూప్ టర్నోవర్ దాదాపు రూ.45,000 కోట్ల స్థాయికి చేరుకుందన్నారు. దేశంలో 70 కోట్ల మంది ప్రజలకు చేరువయ్యామని, 100 కోట్ల మందికి చేరువ కావలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

కేంద్రం ఆధ్వర్యాన సిట్‌కు ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు

- హైకోర్టు కీలక ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి : ఎర్ర చందనం, గంధం, ఇతర అటవీ ఉత్పత్తుల స్మగ్లింగ్‌లపై దాఖలైన కేసులు దశాబ్దాలపాటు విచారణ జరగడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కేసులు దాఖలైన తర్వాత చార్జిషీట్లు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. స్మగ్లర్లకు వ్యతిరేకంగా అధికారులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారని, ఇలాంటి కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయకపోవడం, చార్జిషీట్లు దాఖలు చేయకపోవడం సరికాదంది. ఈ అంశంపై సుమోటోగా విచారణ చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ పైవిధంగా వ్యాఖ్యలు చేశారు. జాప్యం కొనసాగింపు వల్ల స్మగ్లర్ల ఆగడాలు తీవ్రం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే స్వతంత్ర దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన సిట్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏర్పాటు కాబోయే సిట్‌కు సివిల్ కోర్టుకు ఉండే అన్ని అధికారాలు ఉంటాయన్నారు. సిట్‌కు పోలీస్, అటవీ ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు. 12 వారాల్లో నివేదికను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ కార్యదర్శి ద్వారా తమకు సిట్ సమర్పించాలని ఆదేశించారు. జనవరి 2001 నుంచి ఇప్పటి వరకు మొత్తం స్మగ్లింగ్ కేసుల వివరాలన్నింటినీ అందజేయాలన్నారు.

ఇన్నోవా వాహనాన్ని నంద్యాల తాలుకా పోలీసులు 2013లో జప్తు చేసిన కేసులో ఆ వాహన యజమాని ఎర్రగుంట్ల బాలచంద్రుడు వేసిన కేసును నంద్యాల మూడో అదనపు జిల్లా కోర్టు కొట్టేసింది. దీనిపై 2014లో అప్పీల్ దాఖలు చేసిన కేసు హైకోర్టుకు చేరింది. ఆ కేసులో 2023లో అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఇదే తరహాలో ఇతర కేసుల్లో కూడా తీవ్ర జాప్యంతో చార్జిషీట్లు దాఖలు కావడంపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిట్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

భారత్, చైనాలకు 80% రష్యా చమురు

న్యూఢిల్లీ : రష్యా చమురు ఎగుమతుల్లో భారత్, చైనా దేశాలు 80 శాతం వాటాను పొందుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే మే నెలలో ఇది 14 శాతం పెరిగిందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఎనర్జి (ఐఇఎ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. రష్యా నుంచి చమురు దిగుమతికి ఇరు దేశాలు పోటీపడుతున్నాయని పేర్కొంది. ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత పశ్చిమ దేశాలు రష్యా చమురు దిగుమతిపై ఆంక్షలు ప్రారంభించాయి. చౌక ధరలో చమురు విక్రయిస్తుండటంతో భారత్, చైనా దేశాలు అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నాయి. భారత్ చమురు అవసరాలు 45 శాతం మేర రష్యా నుంచి తీరుతుండటం విశేషం. రష్యా, ఉక్రెయిన్ యుద్దానికి ముందు యూరోపియన్ దేశాలకే ఎక్కువ ఎగుమతులు జరిగేవి. ఆ సమయంలో రష్యా నుంచి ఆసియా దేశాలకు కేవలం 34 శాతం మాత్రమే ఎగుమతి అయ్యేది. తాజాగా పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు రష్యా చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఆసియా దేశాలకే ఎగుమతి అవుతోంది. గడిచిన నెలలో రష్యా రోజుకు సగటున 3.87 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసింది. ఇందులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంది. చైనా ఏకంగా 2.2 మిలియన్ బ్యారెళ్లను దిగుమతి చేసుకుంది.

బజాజ్ ఫైనాన్స్‌తో ఏథర్ ఎనర్జీ జట్టు

న్యూఢిల్లీ: విద్యుత్ స్కూటర్ల బ్రాండ్ ఏథర్ ఎనర్జీ కొత్తగా బజాజ్ ఫిన్‌సర్వ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఇవి ద్విచక్ర వాహనాల వినియోగదారులకు సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదం చేయనుందని ఆ సంస్థ పేర్కొంది. "మా వినియోగదారులకు మరింత లాభదాయకమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందించేందుకు ఏథర్ బలమైన ఆర్థిక సంస్థలతో కలిసి పనిచేస్తుండగా, దీన్ని భవిష్యత్తులోనూ కొనసాగించనుంది." అని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ ఫోకెలా పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా సిడ్స్ ఫార్మ్ నెయ్యి డెలివరీ

హైదరాబాద్ : దేశంలోని ఐదు ప్రధాన నగరాలలో తమ నెయ్యి కలెక్షన్లను అందుబాటులోకి తెచ్చినట్లు డి2సి డెయిరీ బ్రాండ్ సిడ్స్ ఫార్మ్ వెల్లడించింది. "ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరులోని వినియోగదారులు మా నెయ్యి ఉత్పాదనను ఎక్కువగా అభిమానిస్తున్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీనిని చేరువ చేస్తున్నాము. మా వెబ్‌సైట్‌పై నూతన షాపింగ్ పేజీ ద్వారా దాదాపుగా దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్డర్ చేయవచ్చు. వినియోగదారులకు ఎన్నటికీ నిలిచి ఉండే రుచులను సృష్టించాము." అని సిడ్స్ ఫార్మ్ ఫౌండర్ కిశోర్ ఇందుకూరి పేర్కొన్నారు.

సంపాదకీయం

ఆటలు ఓ జీవన అవసరం!

'ఆడుదాం ఆంధ్రా' పేరిట 46 రోజుల పాటు క్రీడా సంబరాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. క్రీడాభివృద్ధికి తగిన కృషి చేస్తామని ప్రకటించింది. ఇది స్వల్ప కాలపు సంబరాలూ, ఆడంబరాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా కొనసాగాలి. ఆడడం, పాడటం అనేది మనిషి సహజమైన స్వభావం. పిల్లల్లో ఇది ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఆటల పట్ల అమితాసక్తి చూపిస్తారు. ఆటల వల్ల ఆరోగ్యం, ఆనందం రెండూ ఒనకూడతాయి. వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తొలి పాఠాలు మైదానంలోనే పరిచయం అవుతాయి. అభిరుచులకు తగ్గ స్నేహాలు అక్కడే మొగ్గ తొడుగుతాయి. ఆరో తరగతి అబ్బుల్లాకు, ఏడో తరగతి ఏకాంబర శర్మకు ఆటస్థలంలోనే చెలిమి కుదురుతుంది. కబడ్డీలో గాయపడ్డ కరణ్‌సింగ్‌కు సపర్యలు చేసే సావకాశం అక్కడే సాధ్యమవుతుంది. ఎగిరెగిరి వస్తున్న వాలీబాల్‌ను ఎప్పుడు ఎత్తి కొట్టాలో, ఎప్పుడు దించి నొక్కాలో ఒక వ్యూహం. బరిలో ఒంటరిగా ఉన్నప్పుడు ఎలా ఉండాలో, జట్టుగా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలో కబడ్డీ ఒక కర్తవ్య బోధ. తోటివారిని అందుకోవడం, అందించటం ఖోఖోలో ఒక అప్రమత్త విద్య. ఇలా ఆట ఏదైనా అందులో మనకు పనికొచ్చే పాఠం ఒకటి ఉంటుంది. సమన్వయం, సహకారం, సమిష్టితత్వం, ఆచితూచి వ్యవహరించటం, అప్రమత్తంగా ఉండడం, అంచనా వేయడం ... వంటి జీవన నైపుణ్యాలు ఆటల ద్వారా అలవడతాయి.

ఆటపాటల మధ్య చదువు నేర్పించాలి అనేది అందరూ అంగీకరించే మాటే! పిల్లలు ఆడుకోవాలి అంటే – పాఠశాలల్లో కచ్చితంగా ఆట స్థలం ఉండాలి. ఆట వస్తువులు అందుబాట్లో ఉండాలి. ఆడించే ఉపాధ్యాయులు ఉండాలి. ఈ అన్నింటిలోనూ మన ప్రభుత్వాల ఆచరణ అధ్వానస్థితిలో ఉంది. మన దేశంలో ఆటస్థలాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం పంజాబ్. అక్కడ గ్రామీణ క్రీడలు ఇప్పటికీ ఇంతలా వర్ధిల్లటానికి అదొక కారణం. తరువాతి స్థానాల్లో చండీగడ్, మహారాష్ట్ర ఉన్నాయి. ఒక లెక్క ప్రకారం ... మనదేశంలో 56.58 శాతం పాఠశాలలకు ఆటస్థలాలు ఉన్నాయి. హర్యానా, ఢిల్లీ, కేరళ, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో జాతీయ సగటు కన్నా ఎక్కువ ఆటస్థలాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాల నుంచే వివిధ క్రీడల్లో ఎక్కువమంది తర్ఫీదు పొంది వస్తున్నారు. దక్షిణ భారతదేశంలో తక్కువ స్కూలు ప్లే గ్రౌండ్సు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కార్పొరేట్ విద్యాసంస్థల కాగితపు లెక్కలతో సహా 54.95 శాతం పాఠశాలల్లో మాత్రమే ఆటస్థలాలు ఉన్నాయి. ఇది జాతీయ సగటు కన్నా తక్కువ. పైగా ఉన్న వాటిని కూడా వివిధ నిర్మాణాల పేరిట నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి గత ప్రభుత్వంలోనూ ఉంది. ఇప్పుడూ కొనసాగుతోంది. ఇక ప్రయివేటు, కార్పొరేటు స్కూళ్ల పరిస్థితి మరీ దారుణం. కోళ్ల ఫారాల లాంటి ఇరుకిరుకు భవనాల్లో అనేక ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థలు నడుస్తున్నాయి. నిబంధనల కోసం స్కూలుకు దగ్గరగా ఉన్న ఏ ఖాళీ స్థలాన్నో మైదానంగా చూపించి అనుమతులు పొందుతున్నారు. అయినా, అధికారులు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. ఆటల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపునకు ఇదొక నిదర్శనం.

పిల్లలకు ఆటలు వేరు.. చదువు వేరు... అని అనుకోవటమే పెద్ద పొరపాటు. పిల్లలను అన్ని విధాలా తీర్చిదిద్దడంలో ఆటలు కీలకపాత్ర పోషిస్తాయి. కిక్కిరిసిన గదుల్లో ఎక్కించే పాఠాల నుంచి పిల్లలకు రిలీఫ్‌నిస్తాయి. పేరుకుపోతున్న ఒత్తిడిని దూది పింజలా ఎగరగొడతాయి. పాఠాలను అర్థం చేసుకునే బలాన్నిస్తాయి. గెలుపోటములు సహజమనే జీవిత సత్యాన్ని ప్రబోధిస్తాయి. కులమతాలకు, భాష, ప్రాంతం వంటి భావాలకు అతీతంగా సమైక్యత, సమభావం ఆటల ద్వారా అలవడతాయి. అందుకే ఆటలు చదువులో ఒక భాగం కావాలి. రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా'ను కొన్ని రోజుల సందడికే పరిమితం చేయకుండా, వ్యవస్థాగతమైన ఏర్పాట్లతో నిరంతర కృషి కొనసాగించాలి. అన్ని పాఠశాలల్లోనూ ఆటలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి, ఆటలను కరికులంలో కచ్చితంగా భాగస్వామ్యం చేయాలి. విజేతలైన ఒకరో, ఇద్దరో క్రీడాకారులను భారీ సన్మానాలూ, కానుకలతో ముంచెత్తటం కాదు; వేలాది మంది క్రీడాకారులు పాఠశాల మైదానాల నుంచి పుట్టుకొచ్చేలా చూడాలి! అదే అసలు సిసలు క్రీడాభివృద్ధి అవుతుంది.

మహనీయుల మాట

'అమెరికా సామ్రాజ్యవాదుల వద్ద ఎన్ని ఆధునిక ఆయుధాలున్నా భయపడాల్సిన అవసరం లేదని పేద దేశాలు సాధించిన విజయాలే చూపుతున్నాయి.'

-హోచిమిన్,

వియత్నాం విమోచనా పోరాటం సందర్భంగా...

పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్ర

ఈ నెల 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం (భద్రాచలం సమీపంలోని) నెల్లిపాక నుండి పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమౌవుతుంది.

గోదావరి బిడ్డల ఘోష

గత సంవత్సరం జూలై 11న రెండు జిల్లాల్లోని 6 మండలాలకు (కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం, చింతూరు, కుక్కునూరు, వేలేరుపాడు) గోదావరి, శబరి వరదల తాకిడి ప్రారంభమైంది. ఒక్క రోజులోనే ఈ మండలాల్లోని 193 గ్రామాలకు వరద ప్రాకిపోయింది. మొత్తం ఈ ప్రాంతమంతా జల ప్రళయంగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "అపర నీరోలు"లాగా నిర్వాసితులను ఆదుకోకుండా అమానుష వైఖరిని ప్రదర్శించారు. 100 రోజులు పాటు ఈ జల ప్రళయం 193 గ్రామాలను అతలాకుతలం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని తగు సహాయం అందించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి రూ.2000/-లు చొప్పున మాత్రం ఇచ్చి చేతులు దులుపుకొంది. 100 రోజుల కాలంలో 4 దఫాలుగా వరద వచ్చి, వెళ్ళిన ఏ సందర్భంలోను ఈ ప్రభుత్వాలు స్పందించలేదు. మహా విపత్తుగా గుర్తించలేదు. ఈ గ్రామాల ఆదివాసీలు, ప్రజలు సర్వం కోల్పోయారు. పశువుల్ని, పంటల్ని నష్టపోయారు. వృత్తులు, చిరు వ్యాపారాలు దెబ్బతిని పోయాయి. వేసిన పంట వరదలో సర్వం కొట్టుకుపోయింది. తల దాచుకోవడానికి చిన్న పట్టా అయినా ఇవ్వమని వరద బాధితులు అభ్యర్థించినా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చొంది. వేల కుటుంబాలు అడవుల్లో, కొండ గుట్టలపై వర్షంలో, వరదలో, ఎండలో నానా అగచాట్లు పడ్డారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత తమ ఊళ్ల వైపు వచ్చి, అప్పో సొప్పో చేసి మరల జీవనాన్ని ప్రారంభించారు. సిపిఎం వీరికి కొండంత అండగా నిలబడింది. వరదలో నాటు పడవలపై నాయకులు విస్తృతంగా పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు, భరోసా కల్పించారు. వరద తగ్గిన అనంతరం ఈ ఆరు మండలాల్లో భోజన శాలలు ఏర్పాటు చేసి వరద బాధితులకు ఆహారం అందించారు. బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులు పెట్టి అంటు వ్యాధులు రాకుండా ఆదుకున్నారు. వరద బాధిత, నిర్వాసితుల

మంతెన సీతారాం

సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించారు. పాలక పార్టీ వైసిపి, ప్రధాన ప్రతి పక్షం టిడిపి వరద భాధితులకు, నిర్వాసితులకు ఏ సహాయం చేయలేదు.

పోలవరం నిర్వాసితులు – రాజకీయ పార్టీలు

ఉమ్మడి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణం పై ఉన్న శ్రద్ధ లక్షలాది మందిగా ఉన్న నిర్వాసితులపై ఏ కోశాన చూపించలేదు. " వారం వారం పోలవరం" పేరుతో ప్రతీ సోమవారం హెలికాప్టర్ పై చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సందర్శించేవారు. అక్కడ కొండ పై దిగి ప్రాజెక్ట్ అధికారులతో, కాంట్రాక్ట్ కంపెనీలతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించేవారు. మరల హెలికాప్టర్ పై ఆకాశ మార్గాన అమరావతి వెళ్ళిపోయేవారు. ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపనలు ఇచ్చుకునేదానికి వీలు లేకుండా సిపిఎం, గిరిజన సంఘాల నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసి ముఖ్యమంత్రి వెళ్ళేదాకా పోలీసు స్టేషన్‌లో ఉంచేవారు. పోలవరం, దేవిపట్నం మండల గ్రామాలను అత్యంత నిరంకుశంగా, అమానుషంగా పోలీసు చర్యలతో ఖాళీ చేయించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డి నిర్వాసితుల సమస్యలు పట్టించుకోకుండా ప్రాజెక్ట్ నిర్మాణం గురించే సమీక్షలు జరుపుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి నిర్వాసితుల గురించి స్పష్టంగా చెప్పలేదు . గత సంవత్సరం వరదల్లో ఒకేఒక్క సారి వరద ప్రాంత పర్యటన పేర చింతూరు మండలం చట్టి వద్దకు హెలికాప్టర్‌లో వచ్చి వెళ్ళారు. వరద బాధితుల గురించి కాని, నిర్వాసితుల గురించి మాట్లాడలేదు. " డబ్బులు ముద్రించే కేంద్రం డబ్బులు ఇస్తే అప్పుడు మీకు డబ్బులు ఇస్తాను" అని చెప్పి వెళ్ళిపోయారు. వైసిపికి చెందిన శాసన సభ సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మీ (రంపచోడవరం), తెల్లం బాలరాజు (పోలవరం) వరదల సమయంలో, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారు. వారి సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు.

ముఖ్యమంత్రులు చంద్రన్న, జగనన్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల నీరో చక్రవర్తిని తలపించారు. ప్రాజెక్ట్ ఎత్తు, తగ్గులు గురించి, డయా ఫ్రం వాల్, కాఫర్ డ్యాం, స్పిల్ వే ల గురించి తరచు వాదోపవాదాలు చేశారు. చేస్తున్నారు. ఒకరి ప్రభుత్వం పై మరొకరు తీవ్ర అవినీతి ఆరోపణలు, కాంట్రాక్ట్ కంపెనీల గురించి సవాళ్ళు, ప్రతి సవాళ్ల విసురుకున్నారు. కాని పోలవరం ప్రాజెక్ట్ కోసం అత్యున్నత త్యాగం చేస్తున్న నిర్వాసితులకు మాత్రం ఎవరు ఏమి చేశారో ఎప్పుడూ వారు మాట్లాడలేదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 1,06,600 కుటుంబాలు నీట మునుగుతాయి అని ప్రకటించింది. కాని ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితుల, పునరావాసానికి గాను ఖర్చు చేసినది కేవలం రూ.7వేల కోట్లు లోపే . ఈ ప్రాజెక్ట్‌లో పునరావాసం, పరిహారానికి గాను నిర్వాసితులకు సుమారు 33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఖర్చు చేసింది నాలుగోవంతు కూడా లేదు.

> అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్వాసితుల పట్ల నేర పూరిత, బాధ్యతారహిత వైఖరి బిజెపిది.

ఆంధ్రప్రదేశ్ పునరీవ్యవస్థీకరణ చట్ట ప్రకారం పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్టు హోదా ఇచ్చారు. అంటే ప్రాజెక్ట్ నిర్మాణానికి, పునరావాసానికి మొత్తం వ్యయం కేంద్రమే ఖర్చు చేయాలి. కాని ప్రధాన మంత్రి మోడీ ఎప్పుడూ పోలవరం ప్రాజెక్టు గురించి గాని, నిర్వాసితుల గురించి గాని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పార్లమెంటులో బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు నిర్వాసితుల పునరావాసం అసలు తమకు సంబంధం లేదని అడ్డగోలుగా ప్రకటించారు. అప్పుడు కూడా ప్రధాన మంత్రి స్పందించలేదు.

రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ చట్టాలన్నింటిని తుంగలో తొక్కారు.

పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతమంతా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో ఉంది. ఈ ప్రాంతంలో 1/70 చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలో జాతీయ ప్రాజెక్ట్‌గా ఉంది. 2013 భూసేకరణ చట్టం సమగ్రంగా అమలు చేయాల్సి ఉంది. ఈ చట్టాలను అన్నింటిని బిజెపి, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా తుంగలో తొక్కాయి. భారత రాజ్యాంగానికే తూట్లు పొడిచాయి. 3 లక్షల నిర్వాసితులను దగా చేశాయి, చేస్తున్నాయి. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఈ మూడు రాజకీయ పక్షాలు ఒక్కటి కూడా అమలు జరపలేదు.

సిపిఎం, వామపక్షాలు పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపైన, చట్టాలలో పొందు పరిచిన హక్కుల పైన నిరంతరం ఆందోళనలు సాగిస్తున్నాయి, ఉద్యమాలు చేస్తున్నాయి.

మహాపాదయాత్రకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి.

గత సంవత్సరం వరదలు సమయంలో వచ్చిన మహావిపత్తు పునరావృతం కాకుండా రెండు జిల్లాల్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం!
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరాట బాటై
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరు బాటై మనం గెలిచితీరాలె
పునరావాసం తేలినాకే పోలవరం
అంత వరకు ఎవర్ని కదలనీయం
మాయా మాటలతో బురుడీ కొట్టించలేరు
ఎర్రజెండా మా అండై నడుస్తోంది
పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం
(దేవేంద్ర 'మహా పాదయాత్ర' మార్చింగ్ సాంగ్ నుంచి)

(వ్యాస రచయిత సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

సందర్భం

సికిల్ సెల్‌పై అప్రమత్తత ఏదీ?

సికిల్ సెల్ వ్యాధిని ప్రజా ఆరోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబర్ 22న జరిగిన ఐక్య రాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్ సెల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య రాజ్య సమితి తన సభ్య దేశాలన్నిటినీ కోరింది. 2009 నుండి ప్రపంచ దేశాలన్నీ జూన్ 19న అంతర్జాతీయ సికిల్ సెల్ వ్యతిరేక దినంగా పాటిస్తున్నాయి. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కషి చేస్తున్నాయి ాది మొదటి సారిగా వెస్టిండీస్లోని గ్రెనిడా ద్వీపానికి చెందిన ఒక్క దంత వైద్య విద్యార్థిలో గుర్తించడం జరిగింది. ప్రారంభంలో ఆఫ్రికన్ ప్రాంతంలో వ్యాధి లక్షణాలు కనిపించినా, తరువాతి కాలంలో భారత దేశంలో అనేక ప్రాంతాల్లో వేగంగా విస్తరించింది. ముఖ్యంగా మన దేశంలో గిరిజన ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది.

2020 నాటికి సికిల్ సెల్ అనీమియా అనే జన్యు పరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018 లో కేంద్ర ప్రభుత్వం "అనీమియా ముక్త భారత్" కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. అయితే ఆ లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు. 2023–24 బడ్జెట్లో మిషన్ మోడ్ 2047 పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. సికిల్ సెల్ అనీమియాతో పాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మార్గదర్శకాలను కేరళ వంటి రాష్ట్రాలు మినహా ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఎం అడివయ్య

సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనీమియా లేదా కొడవలి కణ రక్తహీనత అనేది వంశపారంపర్యంగా సంక్రమిస్తున్న రక్త రుగ్మత. సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రరక్త కణాలు గుండ్రంగా పెప్పెర్‌మింట్ల ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తుంటాయి. అయితే కొంతమందిలో జన్యుసంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్) ఆకారంలోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్‌గానూ, ఒకటి మామూలుగానూ ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్లకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతులకు ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టిన పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితకాలం 120 రోజులైతే సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే. సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం తక్కువగా ఉండడం వలన, వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి కలిగిన వారు రక్తహీనతకు గురవుతారు. అంతేకాక సికిల్ సెల్ రక్తకణాలు వంపుతిరిగి ఉండటం వల్ల రక్తనాళాల్లో రక్తం సరిగ్గా ప్రవహించలేక శరీర భాగాలకు ఆక్సిజన్ అందటం తగ్గిపోతుంది. అందువల్ల ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే చిన్న తనంలోనే చనిపోతారు. ఈ వ్యాధి కలిగిన వారి సగటు జీవిత కాలం 42–48సవత్సరాలు. జన్యుపరమైన మార్పుల వలన ఏర్పడుతున్న ఈ రక్తహీనత జబ్బుకు సరైన మందులు లేవు.

> సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధిని త్వరితంగా నివారించాలని, నివారించకపోతే దుష్పరిణామాలు తప్పవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా మన దేశంలో పాలకులకు మాత్రంాది ఏమాత్రం పట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047ని ప్రకటించింది. మిషన్ మోడ్‌ను ప్రకటిస్తే చాలదు. దానిని అమలు చేసే చిత్తశుద్ధి కావాలి.



భారత దేశంలో 17 రాష్ట్రాల్లో సికిల్ సెల్ వ్యాధి సుమారు 20 లక్షల మంది కలిగి ఉన్నారని ఒక అంచనా. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047 పేరుతో సికిల్ సెల్ డిసీజ్‌ను పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశ వ్యాప్తంగా 200 జిల్లాలో 40 ఎండ్ల లోపు వయస్సు కలిగిన 7 కోట్ల మంది గిరిజనులకు 2025–26 నాటికి ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ కోసం స్క్రీని%శీ%గ్ చేయాలని నిర్ణయించింది. కానీ 2022–23 సంవత్సరంలో కోటి మందికి స్క్రీనింగ్ చేయాలని లక్ష్యం ఉంటే కేవలం 1,05,954 మందికి చేస్తే 5,959మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన లెక్కల ప్రకారం 2016–18 సంవత్సరంలో 1,13,83,664 మందికి స్క్రీనింగ్ చేస్తే 9,96,368 మందికి పాజిటివ్ వస్తే 9,49,057 మందికి వ్యాధి లక్షణాలుంటే 47311మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. ప్రపంచలోనే వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దేశాల్లో మన దేశంలో రెండో స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం సుమారు 40వేల మంది పిల్లలు ఈ వ్యాధితో పుడుతున్నారని అంచనా. ప్రతి ఏటా 50శాతం మంది పిల్లలు 5 సంవత్సరాల కంటే ముందే చనిపోతున్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సూచన మేరకు సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన , నివారణ కోసం విశ్వ విద్యాలయాల గ్రాంట్స్ కమీషన్ ఉన్నత విద్య సంస్థలకు సంబంధిత పాఠ్యాంశాల్లో సికిల్ సెల్ వ్యాధికి సంబంధించిన అధ్యాయాన్ని చేర్చి వారసత్వంగా వచ్చే రక్త రుగ్మతలు, కొడవలి కణం, దాని కారణాలు, చికిత్స, వారసత్వ నమూనా, పరీక్షించే విధానాలు, నివారణపై పాఠ్యాంశాల్లో భాగంగా బోధించాలని నిర్ణయించింది.

18 నుంచి 34 శాతం మంది ఆదివాసీలు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రాష్ట్రాల్లో కేరళ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ జనాభాలో 15 నుండి 33 శాతం ఉన్నట్లు ముంబైకి చెందిన ఇనిస్టిట్యూట్ అధ్యయనం పేర్కొంది. ఆటోసోమల్ రిసెసివ్ డిజార్డర్, గుర్తించబడకపోతే పేరెంట్ క్యారియర్‌ల ద్వారా ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపిస్తుంది.

"తల్లిదండ్రులిద్దరిలో సికిల్ సెల్ హిమోగ్లోబిన్ లక్షణాలు ఉంటే ఈ వ్యాధి ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, ఆసిఫాబాద్,మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లోని గిరిజనులు, ఆదివాసీల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ప్రాణాంతకమైన మలేరియా లక్షణం అయిన ప్లాస్మోడియం ఫల్సిఫరమ్ నుండి నుండి గిరిజనుల ప్రాణాలను కాపాడడంలో సికిల్ సెల్ డిసీజ్ దోహదపడుతుందని జబల్‌పూర్‌లోని ట్రైబల్ హెల్త్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అధ్యయనం వెల్లడించింది.

మలేరియాకు పాజిటివ్‌గా పరీక్షించబడిన 78 శాతం ఆదివాసీలు ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ లక్షణాన్ని కలిగి ఉండడం వల్ల సికిల్ సెల్ అనీమియా ఎక్కువగా ఉన్నా గిరిజనుల్లో మరణాల సంఖ్య తక్కువగా ఉంది. "సికిల్ సెల్ అనీమియాతో ప్రజలు ఎక్కువగా బాధపడుతున్న ప్రదేశాలలో మలేరియా ప్రాబల్యం తక్కువగా ఉంటుంది సికిల్ సెల్ అనీమియా రోగులలో కూడా మలేరియా వైరస్ లక్షణాలు తక్కువగా ఉంటాయి" అని జబల్‌పూర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సీనియర్ పరిశోధకుడు డాక్టర్ జ్ఞాన్‌చంద్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం, శ్రీకాకుళం,విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న దాదాపు 10 లక్షల గిరిజన జనాభాలో కనీసం పది శాతం మందికి ఈ జబ్బు లక్షణాలు ఉన్నాయి. అంటే ఈ లెక్కన లక్ష మందికి సికిల్ సెల్ అనీమియా లక్షణాలు ఉండవచ్చని వివిధ సంస్థల అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో ఆంధ్రా యూనివర్సిటీ "హ్యూమన్ జెనెటిక్స్" విభాగం వారు జరిపిన పలు శాంపిల్ సర్వేల లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర ఏజెన్సీ పరిసర గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనేతరుల్లో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నావి.

సికిల్ సెల్ అనీమియా వ్యాధి కలిగిన వారు రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగ పడే పోషక ఆహారాన్ని తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు రోజు వారి ఆహారంలో తప్పకుండా తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పోషక విలువలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేయాలి.2023–24 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీలకు నిధుల కేటాయింపులు భారీగా తగ్గించారు.

భారతదేశంలోని అధిక రాష్ట్రాలలో ఈ వ్యాదిని అరికట్టేందుకు ప్రత్యేక నివారణ ప్రాజెక్టులను చేపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రత్యేక పరిశోధనాలయం కూడా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ఈ వ్యాధి నివారణకు దీనిపై పరిశోధనకు రాయ్‌పూర్‌లో ప్రత్యేకంగా సికిల్ సెల్ ఇన్‌స్టిట్యూట్‌నే నెలకొల్పి 12.43 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండటం, కాళ్లు, చేతుల వేళ్లు వాపుతో వంపు తిరిగి ఉండటం, ప్లీహం వాచిపోయి ఉండటం ఈ సికిల్ సెల్ వ్యాధి యొక్క ప్రధాన లక్షణాలుగా ఉంటున్నవి.ఈ వ్యాధి నిర్ధారణకు జరిపే ప్రాథమిక రక్త పరీక్ష ఖరీదు చాలా తక్కువలోనే ఉంటుంది. రక్త నమూనాను సోడియం మెటా బై సల్ఫేట్‌లో కలిపి మైక్రోస్కోప్ కింద చూస్తే రక్తకణాలు గుండ్రంగా ఉన్నాయా? వంపు తిరిగి ఉన్నాయా? అని తెలుసుకోవడం ద్వారా వ్యాధి ఉందా, లేదా అని నిర్ధారించుకోవచ్చు. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలోనే జరపవచ్చు.

సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధిని త్వరితంగా నివారించాలని, నివారించకపోతే దుష్పరిణామాలు తప్పవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా మన దేశంలో పాలకులకు మాత్రం ాది ఏమాత్రం పట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం మిషన్ మోడ్ 2047ని ప్రకటించింది. మిషన్ మోడ్‌ను ప్రకటిస్తే చాలదు. దానిని అమలు చేసే చిత్తశుద్ధి కావాలి.

జూన్ 19 అంతర్జాతీయ సికిల్ సెల్ వ్యాధి దినం సందర్భంగా (రచయిత ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు) 9490098713

బందరు పోర్టు ఎమ్‌డిగా దయాసాగర్

బందరు పోర్టు మేనేజింగ్ డైరెక్టరుగా ఎం.దయాసాగర్ నియమితులయ్యారు. ఆయన రిటైర్డు ఇన్‌కంటాక్సు కమిషనర్, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత భర్త. దయాసాగర్ గతేడాది రిటైరైన తరువాత వైసిపి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో సుచరిత స్థానంలో ఆయన పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉత్తర్వులు జారీ చేసింది.

బాపట్లలో ఘోరం

బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య

తన సోదరి వెంటపడొద్దన్నందుకు ఆకతాయిల కిరాతకం

ప్రజాశక్తి- చెరుకుపల్లి (బాపట్ల జిల్లా), అమరావతి బ్యూరో

బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన దారుణ ఘటన బాపట్ల జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. తన సోదరిని వేధిస్తున్న ఆకతాయిలను వారించినందుకు వారు ఈ కిరాతకానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... చెరుకుపల్లి మండలం ఆళ్లవారిపాలెం పంచాయతీ పరిధి ఉప్పలవారిపాలెం గ్రామానికి చెందిన ఉప్పల అమర్నాథ్ (15) గ్రామ సమీపంలోని రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఆ విద్యార్థి అక్క చెరుకుపల్లిలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. అమర్నాథ్ సోదరిని రాజోలు గ్రామానికి చెందిన యువకుడు వెంకటేశ్వర్లురెడ్డి నిత్యం టీజ్ చేసేవాడు. దీనిపై అమర్నాథ్ రెండు నెలల క్రితం ఆయనను హెచ్చరించాడు. దీంతో, అమర్నాథ్ పై వెంకటేశ్వర్లురెడ్డి గతంలో ఒకసారి దాడి చేశాడు. వెంకటేశ్వర్లురెడ్డి వల్ల తనకు ఇబ్బందిగా ఉందని కుటుంబసభ్యులకు, బంధువులకు అమర్నాథ్ తెలిపాడు. ఆయనతో మాట్లాడతామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఎప్పటిలాగే అమర్నాథ్ ఉప్పలవారిపాలెం నుంచి పదో తరగతి ట్యూషన్‌కు సైకిల్‌పై రాజోలు వెళ్తున్నాడు. ముందస్తు పథకం ప్రకారం దారికాచిన వెంకటేశ్వర్లురెడ్డి మరో ముగ్గురు యువకులతో కలిసి గ్రామ సరిహద్దుల్లో అమర్నాథ్‌ను వెంబడించారు. సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టారు. అనంతరం చేతులు, కాళ్లు కట్టేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్ర గాయాలపాలైన అమర్నాథ్‌ను సమీపంలోని పలువురు చూసి ఆ విద్యార్థి కుటుంబసభ్యులకు తెలిపారు. వారు వచ్చి అమర్నాథ్‌ను చెరుకుపల్లిలోని ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అమర్నాథ్ మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు బాలుడు మాట్లాడుతూ వెంకటేశ్వర్లురెడ్డి, మరో ముగ్గురు తనపై దాడి చేసి పెట్రోల్ పోసి నిప్పంటించారని చెప్పాడు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.వి.కొండారెడ్డి తెలిపారు. విద్యార్థి హత్య నేపథ్యంలో గ్రామంలో భారీగా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలాన్ని బాపట్ల అదనపు ఎస్పీ పి.మహేష్, రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సిఐ ఎ.శివశంకర్ పరిశీలించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు పాము వెంకటేశ్వర్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఉప్పల అమర్నాథ్ (ఫైల్ ఫోటో)

చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

ఈ ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహిళలను వేధించే వారి పట్ల పోలీసు మెతక వైఖరి ఈ దారుణానికి కారణమని ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కూలుకు వెళ్లే బాలుడి ప్రాణాలు తీసిన హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులు, మహిళలు, పిల్లలపై రోజుకో అఘాయిత్యం జరుగుతున్నా శాంతి భద్రతలు బాగున్నాయని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు.

నిర్మాణ రంగానికి ప్రభుత్వం చేయూత

- కాంటెక్ ఎక్స్‌పో - 2023 ప్రారంభంలో మంత్రి అమర్నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్రంలో నిర్మాణ రంగానికి చేయూత అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. విశాఖ ఎంవిపి కాలనీలోని గదిరాజు ప్యాలెస్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడ్రోజుల పాటు ఏర్పాటు చేసిన కాంటెక్ ఎక్స్‌పో - 2023ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ కరోనా తరువాత ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగం పుంజుకుంటోందని, అందుకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విశాఖ నగరాన్ని మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేశంలో ప్రముఖ నగరాల అభివృద్ధిలో బిల్డర్స్ అసోసియేషన్ పాత్ర కీలకంగా ఉందని, విశాఖ అభివృద్ధికి ఈ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిర్మాణ రంగంతో 250 సెక్టార్లు ముడిపడి ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఎక్స్‌పోలో 50 స్టాల్స్ ఉన్నాయని, ప్రదర్శన శని, ఆదివారాల్లోనూ కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బిఎఐ రాష్ట్ర అధ్యక్షులు రాఘవరావు, రాష్ట్ర వైస్ చైర్మన్ ఎ కాశీ విశ్వేశ్వరరావు, నేవీ చీఫ్ ఇంజనీర్ దినేష్ అగర్వాల్, ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్, విశాఖ చైర్మన్ ప్రకాష్, ఐజిపిసి చైర్మన్ కె లీలా ప్రసాద్, బిఎఐ విశాఖ చాప్టర్ చైర్మన్ కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో గృహ నిర్మాణాలకు అవసరమైన ముడి పదార్థాలను స్టాల్స్‌లో ప్రదర్శించారు.

స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి అమర్నాథ్

నాగార్జున 'వర్సిటీ' చర్యపై హైకోర్టు ఆగ్రహం

- పిటిషనరుకు రూ.15 వేలు చెల్లించాలని తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

ఓ విద్యార్థి అడ్మిషన్‌ను రద్దు చేసిన నాగార్జున విశ్వవిద్యాలయం గ్రామీణాభివృద్ధి శాఖాధిపతి దివ్య తేజోమూర్తిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉన్నత విద్య చేసిన వ్యక్తి బిఒఎస్ పిజి స్టడీస్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ ఆ విధమైన నిర్ణయం తీసుకోవడంపై విస్మయం వ్యక్తం చేసింది. పిటిషనర్ నిరుద్యోగి కాబట్టి అతనికి రూ.15 వేలను పరిహారంగా చెల్లించాలని వర్సిటీ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. ఆ మొత్తాన్ని శాఖాధిపతి తదుపరి నెల జీతం నుంచి వసూలు చేయాలంది. ఈ మేరకు జస్టిస్ జి రామకృష్ణ ప్రసాద్ తుది ఉత్తర్వులు జారీ చేశారు. తమ ఆదేశాల్ని అమలు చేసి ఐదు వారాల్లో నివేదిక సమర్పించాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. విచారణను ఆగస్టు 9కి వాయిదా వేశారు. మంగళగిరికి చెందిన గుర్రం భాగ్యరాజు ఎంఎ గ్రామీణాభివృద్ధి కోర్సు అడ్మిషన్ పొందారు. ఆయన వృత్తి విద్యా కోర్సు చేయలేదని ఎంబిఎ (ఐబి) కోర్సు చదివారని చెప్పి అతని ప్రవేశాన్ని శాఖాధిపతి రద్దు చేశారు. ఈ చర్యను భాగ్యరాజు హైకోర్టులో సవాల్ చేసిన కేసులో పరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు చెప్పింది.

హైకోర్టుకు లింగమనేని

ప్రజాశక్తి-అమరావతి

తన ఇంటిని జప్తు చేసేందుకు సిఐడి కోర్టు నుంచి అనుమతి కోసం దాఖలు చేసిన పిటిషన్‌లో తన వాదనలు కూడా వినేలా కింది కోర్టుకు ఉత్తర్వులు జారీ చేయాలంటూ వ్యాపారవేత్త లింగమనేని రమేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన అభ్యర్థనను విజయవాడ అవినీతి నిరోధకశాఖ ప్రత్యేక కోర్టు ఇటీవల తిరస్కరించిన ఉత్తర్వులను సవాల్ చేశారు. సిఐడి పిటిషన్‌పై విచారణ సమయంలో తమ వాదనలు కూడా వినేలా ఆ కోర్టును ఆదేశించాలని కోరారు. జప్తునకు అనుమతిస్తే తాను తీవ్రంగా నష్టపోతానని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాజ్యాన్ని వచ్చే వారం హైకోర్టు విచారణ చేయనుంది.

ఫోన్‌పే గేట్‌వేతో వ్యాపార సంస్థలకు ఆదా

న్యూఢిల్లీ : తమ పేమెంట్ గేట్ వే ద్వారా చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు రూ.8 లక్షల వరకు ఆదా చేసుకునే వీలు కల్పిస్తోన్నట్లు ఫోన్‌పే పేర్కొంది. చాలా వరకు పేమెంట్ గేట్ వేలు 2శాతంను ప్రామాణిక లావాదేవీ ఫీజుగా వసూలు చేస్తుండగా, ఫోన్‌పే పేమెంట్ గేట్ వే మాత్రం కొత్త వ్యాపారులకు ఆన్ బోర్డింగ్‌ను ఉచితంగా కల్పించే ఒక ప్రత్యేక ఆఫర్ కలిగి ఉందని తెలిపింది.. ఇందులో ఎలాంటి రహస్య ఛార్జీలు, సెటప్ ఫీజు లేదా వార్షిక నిర్వహణ ఫీజులు ఉండవని తెలిపింది. యుపిఐ మార్కెట్‌లో ఫోన్‌పే 50 శాతం పైగా మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు పేర్కొంది.

కొనసాగుతున్న రైళ్ల రద్దు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (ఎంవిపి.కాలనీ)

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో తాడి - అనకాపల్లి సెక్షన్ మధ్య బుధవారం గూడ్స్ రైలు పట్టాలు తప్పిన నేపథ్యంలో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేసినట్టు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

జూన్ 17 శనివారం 17239 గుంటూరు-విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 22701 విశాఖపట్నం-విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్, 22702 విజయవాడ - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్, 17219 మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 18 ఆదివారం 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. కోరమండల్ రైలు ప్రమాద దుర్ఘటనకు దెబ్బతిన్న ఖరగ్‌పూర్ డివిజన్‌లోని ఖరగ్‌పూర్ - భద్రక్ సెక్షన్‌లోని బహనాగా బజార్ స్టేషన్‌లో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. జూన్ 17 శనివారం 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 12551 ఎస్ఎంవి బెంగళూరు - కామాఖ్య ఎసి ఎక్స్‌ప్రెస్, 22877 హౌరా - ఎర్నాకులం అంత్యోదయ ఎక్స్‌ప్రెస్, 22889 హౌరా - తిరుపతి హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 18 ఆదివారం 22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ - సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. 22890 తిరుపతి - హౌరా హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్, 02625 గౌహతి - సికింద్రాబాద్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 12867 హౌరా-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్, 22855 సంత్రాగచ్చి - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 19 సోమవారం 22878 ఎర్నాకులం - హౌరా అంత్యోదయ ఎక్స్‌ప్రెస్, 07030 సికింద్రాబాద్ - అగర్తల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 22856 తిరుపతి - సంత్రగచ్చి ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 21 బుధవారం 12552 కామాఖ్య - ఎస్ఎంవి బెంగళూరు ఎసి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దయిన వాటిలో ఉన్నాయి.

రీ షెడ్యూలింగ్

20833 (విశాఖపట్నం-సికింద్రాబాద్) వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 17 శనివారం ఉదయం 5.45 గంటలకు బదులు 4.15 గంటల ఆలస్యంగా ఉదయం 10.00 గంటలకు రీ-షెడ్యూల్ చేశారు.

రథయాత్ర ప్రత్యేక రైళ్లు

యాత్రికుల సౌకర్యార్థం ఈస్ట్ కోస్ట్ రైల్వే రథయాత్ర సమయంలో పూరీకి ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. 08901 విశాఖపట్నం-పూరీ స్పెషల్ జూన్ 19, 27 తేదీలలో మధ్యాహ్నం 14.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 01.15 గంటలకు పూరీకి చేరుకుంటుంది. తిరుగు దిశలో 08902 పూరీ - విశాఖపట్నం జూన్ 20, 28 తేదీలలో రాత్రి 22.55 గంటలకు పూరీ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. 08057 జగదల్‌పూర్-పూరీ స్పెషల్ జూన్ 19, 28 తేదీలలో ఉదయం 10 గంటలకు జగదల్‌పూర్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 04.00 గంటలకు పూరీకి చేరనుంది. తిరుగు దిశలో 08058 పూరీ - జగదల్‌పూర్ జూన్ 20, 29 తేదీలలో రాత్రి 21.30 గంటలకు పూరీ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు జగదల్‌పూర్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | జోనల్ ఆఫీస్, విజయవాడ
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra ONE FAMILY ONE BANK (A Government of India Undertaking)
1వ అంతస్థు, ఇన్ఫినిటి ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007.
టెలి ఫోన్: 0866-2431225. ఈ-మెయిల్: zmvijayawada@mahabank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (అనుబంధం - IV -A)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారికి తనఖా ఉంచిన / ఛార్జీలో ఉన్న స్థిరాస్తులను భౌతికంగా అధీకృత అధికారి, **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** / సెక్యూర్డు క్రెడిటార్ స్వాధీనత తీసుకుని వాటిని **తేది.03-07-2023న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ తెలిపిన తేదీలలో **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** / సెక్యూర్డు క్రెడిటార్ సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. రిజర్వు ధర & ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు), హామీదారు(లు) పేరు మరియు చిరునామా : వియస్‌యస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్.
సంబంధిత బ్రాంచ్ పేరు : గుంటూరు బ్రాంచ్, ఫోన్ : 95024 18098

తేది.15-04-2021 నాటికి బకాయి మొత్తం : రూ.1,66,71,448.66 పై. (అక్షరాల ఒక కోటి అరవై ఆరు లక్షల డెభ్బై ఒక్క వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే) + తేది.15-04-2021 వరకు వర్తించని వడ్డీ రూ.4,99,577/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల డెభ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరియు తేది.16-04-2021 నుండి 14.75% చొప్పున వడ్డీతో సహా. (అదనపు వడ్డీ మినహాయించుకొని) + ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

తెలిసినంత వరకు గల ఎన్‌కంబరెన్స్‌లతో స్థిరాస్తుల వివరములు సంక్షిప్తంగా :

1. చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & పంచాయితీ లోని భూమి ఎ.1.39 సెంట్లు మరియు డి.నెం.145-1సి గా గల యావదాస్థి నకు **హద్దులు : ఉత్తరం** : కొనుగోలుదారుని భూమి, **తూర్పు** : పర్చూరి సుబ్బారావు గారిచే ఉమ్మడి నడకమార్గమునకు విడిచిపెట్టబడిన భూమి, **దక్షిణం** : చెరుకూరి సుబ్బారావు గారి భూమి, **పడమర** : కాట్రు రోశయ్య గారి భూమి.
2. చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & పంచాయితీ లోని భూమి ఎ.0.86 సెంట్లు మరియు డి.నెం.145-1ఎ గా గల యావదాస్థి నకు **హద్దులు : ఉత్తరం** : కాట సుబ్బారావు గారి భూమి, **తూర్పు** : పర్చూరి సుబ్బారావు గారిచే ఉమ్మడి నడకమార్గమునకు విడిచిపెట్టబడిన భూమి, **దక్షిణం** : కొనుగోలుదారుని భూమి, **పడమర** : మాదాల వెంకటమ్మ గారి భూమి.
3. చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & పంచాయితీ లోని భూమి ఎ.0.24 సెంట్లు మరియు డి.నెం.145-1 యొక్క 145/1ఎ గా గల యావదాస్థి నకు **హద్దులు : ఉత్తరం** : కాట సుబ్బారావు గారి భూమి, **తూర్పు** : వియస్‌యస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ వారి భూమి, **దక్షిణం** : కాట రోశయ్య భూమి, **పడమర** : కాట ఆదినారాయణ గారి భూమి.
4. చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & పంచాయితీ లోని భూమి ఎ.0.16 సెంట్లు మరియు డి.నెం.145-1 యొక్క 145/1ఎ గా గల యావదాస్థి నకు **హద్దులు : ఉత్తరం** : సర్కార్ డొంక, **తూర్పు** : కిడంబి ప్రసన్నలక్ష్మి గారి భూమి, **దక్షిణం** : కొనుగోలుదారుని భూమి, **పడమర** : వియస్‌యస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ వారి భూమి.
5. చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & పంచాయితీ లోని భూమి ఎ.0.25 సెంట్లు మరియు డి.నెం.145-1 యొక్క 145/1సి గా గల యావదాస్థి నకు **హద్దులు : ఉత్తరం** : కొనుగోలుదారుని ఉమ్మడి నడకదారి, **తూర్పు** : విజయ శారద డెలింట్ సీడ్ మిల్స్ వారి భూమి, **దక్షిణం** : చెరుకూరి సుబ్బారావు గారి భూమి, **పడమర** : వియస్‌యస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ వారి భూమి.

మొత్తం విస్తీర్ణం : ఎ.1.39 సెంట్లు + ఎ.0.86 సెంట్లు + ఎ.0.24 సెంట్లు + ఎ.0.16 సెంట్లు + ఎ.0.25 సెంట్లు = ఎ.2.90 సెంట్లు

భౌతికంగా స్వాధీనత తేది : 23-01-2023

రిజర్వు ధర : రూ.1,22,40,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై రెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (ఇఎమ్‌డి) : రూ.12,24,000/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తము : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 03-07-2023, మధ్యాహ్నం గం.1.00 నుండి సాయంత్రం గం.5.00 వరకు
అపరిమిత 10 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్నచో ఇ-వేలం సమయం ప్రతీసారి 10 ని॥లు పొడిగించబడును.

ఆస్తుల తనిఖీ : తేది.28-06-2023 & 30-06-2023 ఉదయం 10.00 నుండి సాయంత్రం గం.05.00 ల వరకు
బిడ్ దరఖాస్తు / కెవైసి డాక్యుమెంట్లు / ఇఎమ్‌డి ఋజువు మొదలగునవి సమర్పించుటకు ఆఖరి తేది : ఐబిఎపిఐ-ఇ బిఐకెఆర్‌ఎవై నిబంధనల ప్రకారం

బిడ్డర్లు ఈ-వేలం అమ్మకంనకు సంబంధించిన నియమ నిబంధనల కోసం మరియు ఇతర వివరాల కోసం బ్యాంక్ వారి యొక్క వెబ్ సైట్ అనగా **"https://www.bankofmaharashtra.in/propsale.asp'** నందు ఏర్పాటు చేసిన లింక్ చూడవలసినదిగా సూచించడమైనది. మరియు ఇ-బిఐకెఆర్‌ఎవై పోర్టల్ (**www.ibapi.in**) నందు కూడా చూడవచ్చును.

తేది : 17.06.2023, ప్రదేశం : విజయవాడ — అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

MOTILAL OSWAL HOME LOANS
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టార్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. టెలి: (022) 47189999, వెబ్‌సైట్: WWW.motilaloswalhf.com, ఇ మెయిల్: hfquery@motilaloswal.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

ఏదైతే మోతిలాల్ ఓస్వాల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్) యొక్క దిగువ సంతకందారుడైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఇన్ కంప్లియన్స్ ఆఫ్ రూల్ 8(1) ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు/ల స్వీకరణ యొక్క నోటీసు(ల)/ తేది నుండి 60 రోజులలోగా ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని సంబంధిత రుణగ్రహీత/లు పిలుస్తూ ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు/లు జారీ చేయబడినాయి.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సెక్యురిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీలోని 1 & 2 వార్లకు జారీచేసినది. కాని మీకు పంపినట్టి నోటీసులు మీకు చేరక తిరిగి వెనుకకు వచ్చినది. అందువలన దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. **అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది.** మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.29.05.2023** నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.05.06.2023** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు
తేది : 16.06.2023

సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

తమిళనాడు మాజీ డిజిపికి మూడేళ్ల శిక్ష

చెన్నై : మహిళా అధికారిని లైంగికంగా వేధించిన కేసులో తమిళనాడు మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేశ్ దాస్‌కి మూడేళ్ల జైలు శిక్ష ఖరారైంది. విల్లుపురం కోర్టు శుక్రవారం మాజీ డిజిపి మూడేళ్ల జైలు శిక్షతో పాటు కే,10,000 జరిమానా విధిస్తున్నట్లు విల్లుపురం కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. మాజీ డిజిపికి బెయిల్‌తో పాటు అప్పీల్ చేసుకునేందుకు 30 రోజుల గడువును మంజూరు చేసింది. రాజేశ్ దాస్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు గతేడాది ఫిబ్రవరిలో మహిళా ఐపిఎస్ అధికారి ఫిర్యాదు చేశారు. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామికి భద్రత కల్పించేందుకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సీనియర్ అధికారి తనతో అనుచితంగా వ్యవహరించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అన్నాడిఎంకె ప్రభుత్వం రాజేశ్ దాస్‌ను సస్పెండ్ చేయడంతో పాటు కేసును విచారించేందుకు ఆరుగురు సభ్యుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. దర్యాప్తు సమయంలో సుమారు 68 మంది నుండి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ కేసులో అప్పీల్ చేసుకోవచ్చు అని ప్రాసిక్యూషన్ బృందం పేర్కొంది. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ అంశం కీలకంగా మారిన సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంకె.స్టాలిన్ హామీ ఇచ్చారు.

నితీష్ కేబినెట్‌లోకి రత్నేష్ సదా

పాట్నా : బీహార్‌లో కేబినెట్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. ఇటీవల రాజీనామా చేసిన సంతోష్ కుమార్ సుమన్ స్థానంలో జెడి (యు) ఎమ్మెల్యే రత్నేష్ సదా శుక్రవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జెడి (యు)లో విలీనం కావాలనే ఒత్తిడి నేపథ్యంలో తమ పార్టీని కాపాడుకునేందుకంటూ హిందుస్తానీ అవమ్ మోర్చా (హెచ్ఎఎం)కి చెందిన మాజీ సిఎం జితమ్‌రామ్ మాంజీ కుమారుడు సంతోష్‌కుమార్ సుమన్ మంత్రి పదవికి ఈ నెల 13న రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రత్నేష్ సదా మాట్లాడుతూ హెచ్ఎఎం అధ్యక్షుడు జితమ్ రామ్ మాంజీ, సుమన్ దళితులకు, ముసాహర్ కమ్యూనిటీకి చేసిందేమీ లేదని అన్నారు.

జమ్ము కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్) : జమ్ము కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య శుక్రవారం తెల్లవారుజామున జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించారు. ఉగ్రవాదుల గురించి కచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా గాలింపు చర్యలు నిర్వహిస్తున్నాయని కాశ్మీర్ జోన్ పోలీసు విభాగం తెలిపింది. ఇప్పటివరకు ఐదుగురు ఉగ్రవాదులు మరణించినట్లు ట్వీట్ చేసింది.

అరుంధతి రాయ్‌కు యూరోపియన్ ఎస్సే ప్రైజ్

న్యూఢిల్లీ : భారత రచయిత్రి అరుంధతీ రాయ్‌కు 45వ యూరోపియన్ ఎస్సే ప్రైజ్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ లభించింది. ఛార్లెస్ వైల్లాన్ ఫౌండేషన్ ఈ విషయాన్ని ప్రకటించింది. అజాదీ (2021) పేరుతో ఆరుంధతి రాయ్ రాసిన వ్యాసాల ఫ్రెంచ్ అనువాదానికి ఈ అవార్డు లభించింది. 'అరుంధతీరాయ్ తన వ్యాసాల్లో ఫాసిజం, దాని మార్గాన్ని విశ్లేషించడం ద్వారా వాటిని పోరాటరూపంగా ఉపయోగించారు. ఆమె వ్యాసాలు నిర్మాణాత్మకంగా ఉన్నాయి. మన జీవితాల్లో ఎక్కువగా ఉండే సమస్యలను ఎంచుకున్నారు. ఆమె వ్యాసాలు అనేక మంది వ్యక్తులను ప్రతిబింబిస్తున్నాయి' అని ఫౌండేషన్ తన ప్రకటనలో తెలిపింది. అరుంధతి రాయ్ రాజకీయ చర్యల్లో నిబద్ధతను కూడా ఫౌండేషన్ ప్రశంసించింది. పెరుగుతున్న నిరంకుశతత్వం, స్వేచ్ఛ అర్థాల గురించి అరుంధతి రాయ్ అజాదీ వ్యాసాల్లో ప్రస్తావించారు. సెప్టెంబరు 12న స్విట్జర్లాండ్‌లోని లౌసాన్ నగరంలో జరిగే కార్యక్రమంలో సుమారు రూ.18 లక్షలు ప్రైజ్‌మనీతోపాటు ఈ అవార్డును అరుంధతిరాయ్ అందుకుంటారు. 1975 నుంచి ఈ అవార్డును బహూకరిస్తున్నారు.

ప్రజా సంబంధాలే కీలకం బిల్‌గేట్స్‌తో భేటీలో జిన్‌పింగ్

బీజింగ్ : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ శుక్రవారం కలుసుకున్నారు. ప్రపంచ దేశాల్లో పేదరిక నిర్మూలనకు, ఆరోగ్యం, అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సుముఖంగా వుందని చెప్పారు. ఈ ఏడాది బీజింగ్‌లో కలిసిన మొదటి అమెరికన్ మిత్రుడు మీరేనని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ప్రజల మధ్య నెలకొనే సంబంధాల్లోనే చైనా-అమెరికా సంబంధాల పునాది వుందని తాను తరుచుగా చెబుతుంటానని అన్నారు. అమెరికన్లపై తమకెపుడూ ఆశాభావం వుంటుందన్నారు. ఇరు దేశాల ప్రజలు స్నేహ సంబంధాలను కొనసాగించాలని ఆశిస్తున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. వినూత్న అభివృద్ధిని చైనా మరింత వేగిరపరుస్తోందని గేట్స్ వ్యాఖ్యానించారు. ఇది చైనాకే కాకుండా, వర్ధమాన దేశాలకు, యావత్ ప్రపంచానికి ప్రయోజనకరమని అన్నారు. ప్రజారోగ్యం, ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి, గ్రామీణ, వ్యవసాయ రంగాల్లో, వినూత్న అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాల్లో చైనాతో సహకారాన్ని తమ ఫౌండేషన్ బలపరుచుకుంటుందని తెలిపారు.

బిపర్‌జోయ్ బీభత్సం !

- గుజరాత్ తీర ప్రాంతాల్లో పెను విధ్వంసం
- వేలాదిగా కూలిన విద్యుత్ స్తంభాలు
- వెయ్యి గ్రామాలు అంధకారంలోనే
- కూకటి వేళ్లతో కూలిన మహా వృక్షాలు
- యుద్ధ ప్రాతిపదికన సహాయ, పునరుద్ధరణ పనులు
- ముఖ్యమంత్రికి ప్రధాని ఫోన్

కచ్ ప్రాంతంలో తుపాను ధాటికి కూలిన హోర్డింగ్‌ను తొలగిస్తున్న సహాయక సిబ్బంది

కచ్ : గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుజరాత్ తీరాన్ని దాటిన బిపర్‌జోయ్ (బిపర్‌జోయ్ అంటే బెంగాలీలో విపత్తు అని అర్థం) తుపాను కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలకు పెను విధ్వంసాన్ని మిగిల్చింది. ముఖ్యంగా విద్యుత్ రంగం తీవ్ర నష్టాన్ని చవిచూసింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వెయ్యికి పైగా గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. తుపాను తీరం దాటిన తర్వాత ఈదురు గాలులు, కుండపోత వర్షాలు కురుస్తుండడంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. తీర ప్రాంతాల్లో పలుచోట్ల వరదలు ముంచెత్తుతున్నాయని అధికారులు శుక్రవారం తెలిపారు. తుపాను కారణంగా ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. అధికార యంత్రాంగం సాధించిన అతిపెద్ద విజయం అదేనని సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. ఆర్థికంగా మాత్రం రాష్ట్రానికి పెను నష్టాన్ని కలిగించిందన్నారు. ముఖ్యంగా విద్యుత్ రంగానికి జరిగిన నష్టం తీవ్రంగా వుందన్నారు. 5,120 విద్యుత్ స్తంభాలు తుపానుకు దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించే చర్యలు ప్రారంభమయ్యాయని రాష్ట్ర రిలీఫ్ కమిషనర్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. మొత్తంగా 4,600 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కొరవడిందని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో 3,580 గ్రామాలకు విద్యుత్‌ను పునరుద్ధరించామని చెప్పారు. మిగిలిన గ్రామాల్లో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మోర్బీలోని మలియా తాలుకాలో రెండు విద్యుత్ స్టేషన్లను కూడా మూసివేయాల్సి వచ్చింది. మూడు రాష్ట్ర హైవేలను మూసివేసినట్లు చెప్పారు. మహా వృక్షాలు సైతం కూకటి వేళ్లతో సహా నేల కూలి రోడ్లకు అడ్డంగా పడడంతో మూసివేయాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికి అందిన వార్తలను బట్టి మొత్తంగా 800 వృక్షాలు నేలకూలాయి. దాదాపు 30 ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరో 500 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది రోడ్లపై పడిన చెట్లను తొలగించి రోడ్లను రాకపోకలకు అనువుగా మార్చడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తుపాను వల్ల నష్టపోయిన వారికి తక్షణమే నష్టపరిహారం అందేలా చూస్తున్నామని పాండే చెప్పారు. తుపాను తీరం దాటినా ప్రచండ వేగంతో గాలులు వీస్తున్నందున ప్రజలు ఇళ్లవద్దనే వుండాలని భుజ్ అధికారులు కోరారు. బలహీనపడిన తుపాను రాజస్థాన్ దిశగా పయనించడంతో అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

తుపాను ప్రభావాన్ని, కలిగించిన నష్టాన్ని ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ శుక్రవారం అధికారులతో కలిసి సమీక్షించారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు, ఇతర సహాయక చర్యలు సాగుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. 18వ తేదీ వరకు 99 రైళ్లను రద్దు చేశారు.

ముఖ్యమంత్రితో మాట్లాడిన ప్రధాని మోడీ

సిఎం భూపేంద్ర పటేల్‌తో ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గిర్ అడవుల్లో సింహాలతోసహా వన్యప్రాణులకు చేపట్టిన భద్రతా ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే మంత్రి రైల్వే ట్రాక్‌ల నిర్వహణ, ఇతర అంశాలపై అధికారులతో మాట్లాడారు.

కేరళలో బిజెపికి షాక్

- పార్టీని వీడిన చిత్ర దర్శకుడు అలీ అక్బర్
- ఇప్పటికే కాషాయపార్టీకి రాజీనామా చేసిన సినిమా డైరెక్టర్ రాజసేనన్

తిరువనంతపురం : సినీ గ్లామర్‌ను ఉపయోగించుకొని కేరళ రాజకీయాల్లో లబ్ధి పొందాలని భావిస్తున్న బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. చిత్ర దర్శకుడు అలీ అక్బర్ అలియాస్ రామసింహన్ అబూబక్కర్(60) బీజేపీకి రాజీనామా చేశారు. గత పది రోజుల్లో కేరళలోని బీజేపీతో విభేదించటం, పార్టీని వీడటం చేసిన సినీ వ్యక్తులలో అలీ అక్బర్ మూడోవారు కావటం గమనార్హం. గతేడాదే ఇస్లాంను వీడి హిందూ మతంలోకి మారిన అలీ అక్బర్.. తన పేరును రామసింహన్ అబూబక్కర్‌గా పేరు మార్చుకున్నాడు. ఆయన తన నిర్ణయాన్ని ఫేస్‌బుక్ పోస్టులో ప్రకటించారు. అలాగే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె సురేంద్రన్‌కు తెలుపుతూ ఏక వాక్య రాజీనామా పత్రాన్ని సైతం ఆయన పోస్టు చేశారు. "నేను ఎలాంటి రాజకీయాలకూ బానిసను కాను. ఇప్పుడు నేను అన్నింటి నుంచి విముక్తుడనయ్యాను. ధర్మం కోసమే నిలబడతాను" అని రామసింహన్ వివరించారు.

బీజేపీ తరపున ఉన్న ముస్లిం వ్యక్తులలో అత్యంత ప్రముఖుడైన అక్బర్ 2021 అక్టోబరులో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వైదొలిగారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో ఒక సాధారణ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఉత్తర కేరళలోని ముస్లింలలో ఆరెస్సెస్ గురించి ప్రచారం కలిపించేందుకు బీజేపీ అక్బర్‌ను వాడుకోవాలనుకున్నది. అయితే ఆయన పార్టీని వీడటంతో బీజేపీకి గట్టి దెబ్బ తగిలినట్టయిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగిన ప్రముఖ మళయాల చిత్ర దర్శకులు రాజసేనన్.. గతవారమే ఆ పార్టీని వీడారు. అలాగే, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన నటుడు భీమన్ రఘు.. తాను కూడా బీజేపీని వీడనున్నట్టు సంకేతాలు పంపారు. తాను సీఎం పినరయి విజయన్‌కు గొప్ప అభిమానిననీ, ఆయనతో సమావేశం తర్వాత తన తదుపరి నిర్ణయాన్ని ప్రకటిస్తానని రఘు గతవారమే వెల్లడించాడు.

20 నుంచి 25 వరకూ అమెరికా, ఈజిప్టులో మోడీ పర్యటన

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 20 నుంచి 25 వరకూ రెండు దేశాలు అమెరికా, ఈజిప్టు పర్యటనలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. న్యూయార్క్‌కు చేరుకోవడంతో మోడీ అమెరికా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇక్కడి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే వేడుకలకు మోడీ నేతృత్వం వహించనున్నారు. తరువాత వాషింగ్టన్‌కు మోడీ బయలుదేరి వెళతారు. అక్కడ ఈ నెల 22న వైట్‌హౌస్ మోడీకి లాంఛనప్రాయ స్వాగతం పలుకుతుంది. అమెరికా అధ్యక్షులు జో బైడెన్‌తో మోడీ చర్చలు జరుపుతారు. అదే రోజు సాయంత్రం మోడీ గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు. ఈ వివరాలను విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. అమెరికా పర్యటన తరువాత ఈజిప్టులో ఈ నెల 24, 25 తేదీల్లో మోడీ పర్యటన ఉంటుంది. ఈ నెలలో జనవరిలో న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాల్లో ఈజిప్టు అధ్యక్షులు అబ్దెల్ ఫట్టా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సమయంలో ఈజిప్టులో పర్యటించాలని మోడీని ఫట్టా ఆహ్వానించారు.

మోడీ మౌనం వీడాలి

- విభజన రాజకీయాలకు తక్షణమే ముగింపు పలకాలి
- హింసకు అడ్డుకట్ట వేయాలి
- అల్లర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత
- మణిపూర్ హింసాత్మక పరిస్థితులపై
- 550కు పైగా పౌర సంఘాలు, వ్యక్తుల ఖండన

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాత్మక పరిస్థితులపై దేశవ్యాప్తంగా నలుమూలల నుంచి పౌర సమాజం స్పందించింది. ఇక్కడి పరిస్థితులపై ఆందోళనను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పెరుగుతున్న హింసను దాదాపు 550కి పైగా పౌర సంఘాలు, ప్రముఖ వ్యక్తులు ఐక్యంగా ఖండించారు. ఈ మేరకు పౌర సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. అన్ని పక్షాలూ కాల్పుల విరమణను ప్రకటించాలని కోరాయి.

కుకీల మీద హింసపై ఆందోళన

ప్రధాని మోడీ తన మౌనాన్ని వీడాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పాయి. హింసకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశాయి. రాష్ట్రంలోని ఈ పరిస్థితులకు కేంద్ర, రాష్ట్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలే బాధ్యులని పౌర సంఘాలు పేర్కొన్నాయి. రాష్ట్ర, భద్రతా బలగాల ద్వారా కొనసాగుతున్న విభజన రాజకీయాలకు తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చాయి. ఎలాంటి చర్చలు జరపడానికి, తీర్మానం చేయడానికి అర్థవంతమైన ప్రయత్నాలను చేయకుండానే.. బీజేపీ మెయిటీ, కుకీ, జో వర్గాల మధ్య చారిత్రక గందరగోళాన్ని తీవ్రతరం చేస్తున్నదనీ, విభజన రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించాయి. కుకీలకు వ్యతిరేకంగా సాయుధ మెయిటీ మెజారిటీ గ్రూపులైన అరంబయ్ టెంగ్గోల్, మెయిటీ లీపున్‌లు చేస్తున్న హింసపై ఆందోళనను వ్యక్తం చేశాయి.

కోర్టు పర్యవేక్షణలోని ట్రిబ్యునల్‌కు డిమాండ్

అల్లర్ల నేపథ్యంలో ప్రధాని జవాబుదారీతనంతో పాటు ప్రభుత్వం నుంచి అనేక కీలక చర్యలకు పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. నిజాలు నిగ్గు తేల్చడానికి, న్యాయాన్ని కల్పించడానికి కోర్టు పర్యవేక్షణలోని ట్రిబ్యునల్‌కు పిలుపునిచ్చాయి. వర్మన్ కమిషన్ సూచించినట్టుగా లైంగిక హింస కేసుల పరిష్కారం కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని పౌర సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఇండ్లు వదిలి పారిపోయిన వారికి సహాయక చర్యల ప్రాముఖ్యతను ఈ ప్రకటన నొక్కి చెప్పింది.

'రిటైర్డ్ జడ్జిలతో ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలి'

పునరావాసం, పరిహారం, ఇండ్లకు తిరిగి వచ్చే ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ ప్రాంతంతో సంబంధమున్న రిటైర్డ్ జడ్జిలతో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలనీ, వీరిని సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ద్వారా నియమించాలని సూచించింది. ఈ సంయుక్త ప్రకటనను విడుదల చేసినవారిలో ఎంపీ మనోజ్ కుమార్ ఝా, రిటైర్డ్ బ్యూరోక్రాట్లు మీనా గుప్తా, పి గంగ్టే, మీరన్ బోర్వాంకర్ పలువురు సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, జర్నలిస్టులు, సినిమా కళాకారులు, రచయితలు, లాయర్లు ఉన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితుల్లో పూర్తి వైఫల్యం : కేంద్ర మంత్రి

మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు పూర్తిగా వైఫల్యం చెందాయని సాక్షాత్తూ కేంద్ర మంత్రి ఆర్కే రంజన్ సింగ్ అన్నారు. హింసాత్మక అల్లర్లలో భాగంగా ఆందోళనకారులు తూర్పు ఇంఫాల్‌లోని ఆయన ఇంటికి నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. అనంతరం శుక్రవారం నాడు రంజన్ సింగ్ శాంతి భద్రతల వైఫల్యంపై వ్యాఖ్యలు చేయటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. మణిపూర్‌లో బీజేపీ సర్కారు ఉండటం, సాక్షాత్తూ కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తే ప్రభుత్వ వైఫల్యం ఉన్నదని చెప్పటం చర్చకు దారి తీసిందని విశ్లేషకులు అన్నారు. గతనెల 25 తర్వాత మొదటి సారి ఆయన ఇంటిపై దాడి జగింది. ఇటీవల జరిగిన దాడి రెండోది కావటం గమనార్హం. మొదటిసారి మెయిటీ గ్రూపే భారీ సంఖ్యలో వచ్చి దాడి చేసింది. ఇటు కేంద్ర మంత్రి కూడా అదే సామాజిక వర్గానికి చెందినవాడు అయినప్పటికీ ఆయన ఇల్లు దాడికి గురి కావటం గమనార్హం. రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం శాంతిని కాపాడలేకపోయిందని ప్రస్తుతం కేరళ పర్యటనలో ఉన్న రంజన్‌సింగ్ ఆరోపించారు.

పోటీ ముసుగులో చైనా ప్రయోజనాలు దెబ్బతీయలేరు

అమెరికాను హెచ్చరించిన వాంగ్ వెన్‌బిన్

బీజింగ్ : చైనా వ్యక్తం చేసే కీలకమైన ఆందోళనలను అమెరికా గౌరవించాలని, తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం లేదా పోటీ సాకుతో చైనా సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను దెబ్బతీసే యత్నాలను ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ శుక్రవారం హెచ్చరించారు. తైవాన్ జలసంధిలో సైనిక ఘర్షణ చెలరేగగలదని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ చేసిన బెదిరింపుపై అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. చైనా-అమెరికా మధ్య నెలకొన్న ప్రతిష్టంభన గతంలో ఎన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో వుందని కిసింజర్ వ్యాఖ్యానించారు. చైనా - అమెరికా సంబంధాలు ప్రపంచ దేశాలకు గొప్ప ప్రాధాన్యత గలవని వాంగ్ అన్నారు. పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం, ద్వైపాక్షిక సంబంధాల నిర్వహణలో సమాన అవకాశాలు, సమాన సహకారం వుండాలన్న సూత్రాన్ని చైనా ఎల్లప్పుడూ పాటిస్తుందని పేర్కొన్నారు. బాలిలో ఇరు దేశాల అధ్యక్షుల మధ్య కుదిరిన కీలకమైన ఏకాభిప్రాయాన్ని అమలు చేసేందుకు అమెరికా ఆచరణాత్మక చర్యలు తీసుకోగలదని వాంగ్ వెన్‌బిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్వైపాక్షిక సంబంధాలను తిరిగి సుస్థిరపరిచేలా కమ్యూనికేషన్ సంబంధాలను, సహకారాన్ని పెంపొందించేందుకు, అభిప్రాయ భేదాలను సమర్థవంతంగా తగ్గించుకోవడానికి చైనా తన వంతు కృషి చేస్తుందన్నారు.

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం పేరు మార్పు

- కాంగ్రెస్ ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధాన మంత్రుల మ్యూజియం, సొసైటీగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ సమావేశం రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ ప్రత్యేక సమావేశంలో మ్యూజియం పేరును మార్చాలని నిర్ణయించినట్లు సాంస్కృతికశాఖ వెల్లడించింది. దీని పేరును ప్రధాన మంత్రుల మ్యూజియం అండ్ సొసైటీగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. 'జవహర్ లాల్ నెహ్రూ నుంచి నరేంద్ర మోడీ వరకు ఎంతో మంది ప్రధాన మంత్రులు చేసిన సేవలు, వారు ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించి అన్ని విషయాలనూ ఈ మ్యూజియం తెలియజేస్తుంది. అందుకే దీని పేరును మారుస్తూ చేసిన ప్రతిపాదన స్వాగతించదగినది' అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రులు అంటే ఓ సంస్థ అని అభివర్ణించిన ఆయన, అందరు ప్రధానుల ప్రయాణాన్ని ఇంద్ర ధనస్సుతో పోల్చారు. ఇది అందంగా ఉండాలంటే ఇంద్ర ధనస్సులోని రంగులన్నీ సమపాళ్లలో ఉండాలని అభిప్రాయపడ్డారు.

అభద్రతాభావంతో నరేంద్ర మోడీ : కాంగ్రెస్ ఆగ్రహం

పేరు మార్పుపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభద్రతాభావంతో అణగారిపోతున్న సూక్ష్మజీవి అని పేర్కొంది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ శుక్రవారం ఇచ్చిన ట్వీట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనేక అభద్రతలతో కుంగిపోతున్న సూక్ష్మజీవి అని ఆరోపించారు. మన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూకు పేరు, ప్రతిష్టలు, గొప్ప వారసత్వం ఉన్నాయని చెప్పారు. ఆయన భారతదేశ రూపశిల్పి అని కొనియాడారు. దీనిని ఇకపై ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ సొసైటీ అని పిలుస్తారు. భారతదేశ రూపశిల్పి పేరు, ఔన్నత్యాలను చెరిపేయడానికి, చులకన చేయడానికి, నాశనం చేయడానికి మోడీ చేయని పని అంటూ ఏదీ లేదు' అని జైరాం రమేశ్ ఆరోపించారు. ఎన్ఎంఎంఎల్ సొసైటీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షులు, రాజ్‌నాథ్ సింగ్ ఉపాధ్యక్షులు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్, ధర్మేంద్ర ప్రధాన్, జి కిషన్ రెడ్డి, నిర్మలా సీతారామన్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఢిల్లీలోని తీన్ మూర్తి క్యాంపస్‌లో ఎన్ఎంఎంఎల్ ఉంది. ఇక్కడ ఆధునిక, సమకాలిక భారతదేశంపై పరిశోధనలు జరుగుతాయి. 1964 నవంబరు 14న అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దీనిని ప్రారంభించారు.

ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలంటూ మైనర్ రెజ్లర్ కుటుంబంపై తీవ్ర ఒత్తిడి

- ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని మైనర్ రెజ్లర్ కుటుంబంపై బ్రిజ్ భూషణ్ సింగ్ అనుయాయులు తీవ్ర ఒత్తిడి చేశారని రెజ్లర్, ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ పేర్కొన్నారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై పోలీసులు చార్జిషీట్ దాఖలు చేసిన తరువాత రెజ్లర్ సాక్షి మాలిక్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మైనర్ అథ్లెట్ కుటుంబంపై తీవ్ర ఒత్తిడి ఉందని అన్నారు. 'పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్‌లో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పేరు ఉంది. మైనర్ కేసులో కుటుంబంపై చాలా ఒత్తిడి ఉందని స్పష్టమైంది. మిగిలిన అంశాలపై తదుపరి చర్యపై నిర్ణయం తీసుకుంటాం. డిమాండ్లను ప్రభుత్వం నెరవేరుస్తుంది' అని సాక్షి మాలిక్ అన్నారు. చార్జిషీట్ పొందడానికి రెజ్లర్ల తరపున న్యాయవాది దరఖాస్తు చేసుకున్నారని, దాని ప్రకారం తదుపరి దశను నిర్ణయిస్తామని చెప్పారు. 'చార్జిషీట్‌లో బ్రిజ్ భూషణ్ దోషి అని స్పష్టంగా పేర్కొన్నారు. అయితే మా న్యాయవాది దరఖాస్తు చేసుకున్నారు. చార్జిషీట్‌పై మా న్యాయవాది చేతికి వచ్చిన వెంటనే అందులో అంశాలను పరిశీలిస్తాం. ప్రభుత్వ వాగ్దానాలు నెరవేరుతాయో లేదో అన్నీ చూసేసరికి మా తదుపరి దశ వస్తుంది. మేము వేచి ఉన్నాం' అని రెజ్లర్ సాక్షి మాలిక్ అన్నారు.

అది నష్టపరిచే చర్య

- ఉద్దేశపూర్వక ఎగవేతదారులతో 'రాజీ సెటిల్మెంట్' సరికాదు
- ఆర్బీఐ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- రెండు బ్యాంకు యూనియన్ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీరుపై రెండు కీలక బ్యాంకు యూనియన్లు అయిన ఆలిండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్(ఏఐబీఈఏ), ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఓసీ)లు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు సంబంధించిన రుణాల విషయంలో 'రాజీ సెటిల్‌మెంట్'కు బ్యాంకులను అనుమతించడాన్ని అవి తప్పుబట్టాయి. దాదాపు ఆరు లక్షల ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు బ్యాంకు యూనియన్లు.. 'రాజీ సెటిల్‌మెంట్' విషయంలో ఆర్బీఐ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. ఈ మేరకు ఏఐబీఓసీ జనరల్ సెక్రెటరీ రూపం రాయ్, ఏఐబీఈఏ జనరల్ సెక్రెటరీ సీహెచ్ వెంకటాచలం లు ఈ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. రాజీ సెటిల్మెంట్‌తో పాటు సాంకేతిక రైటాఫ్‌లకు సంబంధించిన ఆర్బీఐ చర్యలు నష్టపరిచేవిగా రెండు బ్యాంకు యూనియన్లు అభివర్ణించాయి. ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ సమగ్రతను రాజీపడేలా చేస్తుందని ఆందోళనను వ్యక్తం చేశాయి. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారుల సమస్యను ప్రభావవంతంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు చేస్తున్న ప్రయత్నాలను ఇది అణగదొక్కుతుందని వివరించాయి. ఆర్బీఐ తన అనవసరమైన నిర్ణయాన్ని సమీక్షించి ఉపసంహరించుకోవాలనీ, బదులుగా ఉద్దేశపూర్వక ఎగవేతదారులను వారి చర్యలకు జవాబుదారీగా ఉంచడానికి బలమైన చర్యలను అమలు చేయటంపై దృష్టి పెట్టాలని కోరాయి. నిజాయితీపరులైన రుణగ్రహీతలు, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటానికి, బ్యాంకింగ్ వ్యవస్థ సమగ్రతను చెక్కుచెదరకుండా ఉంచడానికి ఇది అవసరమని యూనియన్లు పేర్కొన్నాయి.

ఇళ్లు కాదు... ఊళ్లే నిర్మిస్తున్నాం...

(మొదటి పేజీ తరువాయి)

అన్ని హంగులతో రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తోందని తెలిపారు.

ఇంట్లో జరిగే మంచిని కొలమానంగా తీసుకోండి

మామ ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలకు మంచి చేసిన చరిత్ర లేదని ముఖ్యమంత్రి విమర్శించారు. సెంటు భూమి కొని పేదలకు ఇచ్చిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు.

ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే అందరిని ధనవంతులను చేస్తామని చెపుతున్నారని విమర్శించారు. సొంత నియోజకవర్గంలో, రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. అటువంటి వ్యక్తి తమకు ప్రత్యర్థి ఎలా అవుతారని ప్రశ్నించాడు. తనను ఎవరు ఆపుతారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. తోడేళ్ల గుంపు రాష్ట్రాన్ని దోచుకోవడానికి ఎదురు చూస్తోందని ఆరోపించారు. ఆ గుంపు చెప్పే అబద్దాలను నమ్మొద్దని, మీ ఇంట్లో మంచి జరగడాన్నే కొలమానంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్, మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజాబాబు, జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూల విక్టర్ ప్రసాద్, ఎంపి వల్లభనేని బాలశౌరి, పలువురు ఎంఎల్‌ఎలు పాల్గొన్నారు.

నల్ల బెలూన్లతో ఇద్దరు తెలుగు మహిళల నిరసన, అరెస్టు

గుడివాడలో ముఖ్యమంత్రి పర్యటనను వ్యతిరేకిస్తూ ఇద్దరు తెలుగు మహిళలు నిరసన తెలిపారు. సిఎం హెలిపాడ్ దిగుతుండగా గో బ్యాక్ సిఎం అంటూ నల్ల బెలూన్లను ఎగురవేసి అసిలేటి నిర్మల, సిరిపురపు తులసి రాణి నిరసన తెలిపారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

పలువురు నేతల ముందస్తు అరెస్టు

సిఎం పర్యటన సందర్భంగా పలువురు నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఎస్‌ఎఫ్ఐ నాయకులు సమరం, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

మణిపూర్‌లో మోహరించిన అస్సాం రైఫిల్స్

మంటల్లో మణిపూర్!

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం లేదని, అందువల్ల వారి పట్ల రాష్ట్ర ప్రజలు చాలా అసంతృప్తిగా వున్నారని ఆందోళనకారులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం గిరిజన కమ్యూనిటీకి చెందిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి గిడ్డంగిని ఆందోళనకారులు తగలబెట్టారు. మణిపూర్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఎఎఫ్)తో ఘర్షణ పడ్డారు. ఇతర ఆస్తులపై కూడా దాడికి దిగుతుండడంతో వారిని చెల్లాచెదురు చేయడానికి పోలీసులు బాష్ప వాయు గోళాలు ప్రయోగించారు. ఇంఫాల్ ప్యాలెస్ గ్రౌండ్స్ సమీపంలో ఈ ఘర్షణలు చోటు చేసుకున్నాయి. గురువారం సాయుధ కుకీ తీవ్రవాదులు విష్ణుపూర్ జిల్లాలోని ఫౌబక్‌చావో గ్రామస్తులపై దాడి చేశారు. వెంటనే వారిని చెల్లాచెదురు చేయడానికి బాష్పవాయు గోళాలను, పొగ బాంబులను ఉపయోగించారు. ఈ ఘర్షణల్లో కొంతమంది మహిళలు గాయపడ్డారు.

మిజోరామ్‌కు ముఖ్యమంత్రి బీరేన్ హెచ్చరిక

మణిపూర్‌లో ప్రత్యేక పాలనను డిమాండ్ చేస్తున్న సంస్థలను మిజోరామ్ ప్రభుత్వం నియంత్రించకపోతే ఇరు రాష్ట్రాల మధ్య సంబంధాలు దెబ్బ తింటాయని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 80చోట్ల పోలీసులు, పేరా మిలటరీ బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపారు.

ఒక ప్రదర్శన .. రెండు జీవితాలు ...

2020 జనవరి 21. కర్ణాటకలోని బీదర్‌లో షాహెన్ ఇంగ్లీష్ ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఒక లఘు నాటిక ప్రదర్శన జరిగింది. 'మనమంతా మనుషులం.. మనది భారతదేశం.. ఇక్కడ హిందూ, ముస్లిం భాయి, భాయి' అని చెప్పటం ఆ ప్రదర్శన ఉద్దేశ్యం. కానీ, అందులోని కొన్ని డైలాగులను నెపంగా చూపిస్తూ, అప్పట్లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థుల పైనా, స్కూలు ప్రిన్సిపాల్ పైనా, ఓ విద్యార్థిని తల్లి పైనా కేసు బనాయించింది. ప్రిన్సిపాల్‌ని, తల్లినీ జైలు పాల్జేసింది.

వితంతువైన ఆ తల్లి సంరక్షణలో అప్పటివరకు ఉన్న ఆ పసిది ఆ రోజు నుంచి ఒంటరిదైంది.. ఆ తల్లితో పాటు స్కూలు ప్రిన్సిపాల్‌నీ అరెస్టు చేశారు. 17 రోజులు జైళ్లోనే గడిపిన ఆ ఇద్దరు మహిళలు బయటికి వచ్చినా కేసు నడుస్తూనే ఉంది. మూడేళ్ల నుంచి ప్రిన్సిపాల్ ఫరీదా తీవ్ర శారీరక, మానసిక ఒత్తిడితో ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ప్రతి రోజూ ఆ రోజు జరిగిన కార్యక్రమంలో ఏం తప్పు జరిగిందా అని ఆలోచిస్తూనే ఉంది. ఈ మూడేళ్లలో తమపై మోపిన దేశద్రోహ కేసు ఎలా తొలగిపోతుందా అని ఆ తల్లులు ఎదురు చూడని రోజు లేదు. తాజాగా కర్నాటక హైకోర్టు ఈ కేసుపై విచారణ జరిపి ఆ కేసును కొట్టేసింది. ఇది వారి జీవితంలో సంతోషించదగ్గ అంశం. అయినా ఆనాటి చేదు అనుభవాలు వారిని వెంటాడుతూనే ఉన్నాయి.

ఆ రోజు ఏం జరిగింది?

ఆరోజు స్కూలు వార్షికోత్సవం జరుగుతోంది. పండగ వాతావరణం నెలకొని ఉంది. పాటలు, పద్యాలు, నాటికలు, నృత్యాలు వంటి కార్యక్రమాల్లో పిల్లలంతా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నాలుగు, ఐదు, ఆరు తరగతుల పిల్లల వంతు వచ్చింది. స్టేజీ ఎక్కారు. హిందూ, ముస్లిం ఐక్యమత్యమే దేశ ప్రగతని, అందరూ ఈ దేశ పౌరులేనని చాటి చెబుతూ చిన్న నాటిక వేశారు. చివరలో 'మీ గుర్తింపు కోసం పత్రాలు అడిగిన వారిని చెప్పుతో కొట్టాల'ని ప్రకటించారు. డ్రామా ముగిసింది.
ఇందులో ఏదైనా దేశ వ్యతిరేక కార్యకలాపాలు కనిపించాయా?

కానీ, కార్యక్రమం ముగిసిన ఐదు రోజులకు– జనవరి 26న పౌరసత్వ చట్ట సవరణకు విరుద్ధంగా బీదర్ స్కూలు పిల్లలు డ్రామా వేశారని, చట్టం తీసుకొస్తున్న ప్రధాని మోడీని చెప్పుతో కొట్టమని ప్రకటించారని ఆరోపిస్తూ ఓ మత సంస్థకు చెందిన వ్యక్తి స్కూలు యాజమాన్యంపై కేసు ఫైల్ చేశాడు. వెంటనే అక్కడి పోలీస్‌స్టేషనులో ఎఫ్ఐఆర్ నమోదై పోయింది! ఇంకో రెండు రోజుల్లో అది ఏకంగా దేశద్రోహ కేసుగా మారిపోయింది. పాఠశాల ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి, దఫదఫాలుగా స్కూలు పిల్లలను విచారించారు. స్కూలు ప్రిన్సిపాల్ ఫరిదా బేగం, 11 ఏళ్ల విద్యార్థిని తల్లి 25 ఏళ్ల నజమున్నీసాని అరెస్టు చేశారు.

వైరల్ ఇలా అయింది ..

ఈ ప్రదర్శనను ఒక జర్నలిస్టు సోషల్ మీడియాలో లైవ్ ఇచ్చాడు. అతడి కొడుకు కూడా ఆ నాటికలో ఓ పాత్రధారి. 'ఎలుకలు నా పత్రాలను తినేశాయి. పిల్లులు ఆ ఎలుకలను తిన్నాయి. కుక్కలు పిల్లిని చంపాయి. మున్సిపాలిటీ వాళ్లు కుక్కలను ఎత్తుకెళ్లారు. కాబట్టి నా పత్రాలు మీ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయి' అని చెప్పిన పిల్లల డైలాగులకు పెద్దలు ఎందరో హర్షిస్తూ, చప్పట్లు కొట్టారు. పౌరసత్వానికి ఆధారం చూపాలంటూ బిజెపి తెచ్చిన చట్టంపై అది వ్యంగ్య విమర్శ. తన కొడుకు పాత్రను వీడియో తీసిన ఓ జర్నలిస్టు దాన్ని సోషల్ మీడియాలో పెట్టడంతో– రచ్చ మొదలైంది. ఆ ముస్లిం జర్నలిస్టు ఇదింత పెద్ద విషయమవుతుందని ఊహించలేదు. అందుకే స్కూలుపై కేసు నమోదైన నాటి నుంచి అతడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. భయంతో ఏమైపోయాడో.. అతని కుటుంబం ఎక్కడవుందో ఇప్పటికీ తెలియదు.

నజమున్నీసాను ఎందుకు అరెస్టు చేశారు?

నజమున్నీసా ఒంటరి తల్లి.. 12 ఏళ్లకే వివాహమై 18 ఏళ్లకే భర్త మరణిస్తే బిడ్డను పట్టుకుని బతుకు తెరువు కోసం హళికడ్ నుంచి 34 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీదర్‌కి వలస వచ్చింది. వ్యవసాయ కూలీగా పనులు చేసుకుంటూ, బిడ్డను చదివించుకుంటోంది. డాక్టరు కావాలని కలలు కంటున్న ఆ చిన్నారి చదువులో ఎప్పుడూ ముందుండేది. స్కూల్లో జరిగే ప్రతి సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేది. మైనార్టీల్లో వున్న వరకట్న వ్యవస్థ దుష్ప్రభావాలపై కూడా పలు నాటకాలు వేసింది.

అలా వార్షికోత్సవం రోజున జరిగిన నాటకంలో తన కూతురు పాత్ర చెప్పే 'జూటే మారేంగే' డైలాగును ఇంటిదగ్గర నజమున్నీసా పదే పదే చెప్పించిందని పోలీసులు ఆరోపించారు. అదెలా నిర్ధారణ అయిందంటే.. విద్యార్థులందరినీ స్కూలు ఆవరణలో విచారించిన పోలీసులు నజమున్నీసా కూతురును కూడా ప్రశ్నలు అడిగారు. ఆ డైలాగ్ చెప్పినందుకు ఆమెను పదే పదే విచారణకు పిలిచారు. విచారణ గది నుండి ఎప్పుడు బయటికి వచ్చినా ఆ పసిపిల్ల వణికిపోతూ కనిపించేది. రెండు వారాలుగా స్కూల్లో పోలీసులు తిష్టవేయడం సహజంగానే పిల్లల్లో ఎక్కడలేని భయాన్ని తెచ్చింది. 'నేను పోలీసులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సరైన సమాధానాలే చెప్పాను. ఆ డైలాగు అంత కరెక్టుగా ఎలా చెప్పావు? అని పోలీసులు అడిగారు. అమ్మ ప్రాక్టీస్ చేయించిందని చెప్పాను. అది తప్పా.. కాదా.. అన్నారు. తప్పేనని చెప్పాను. నేను జరిగిందంతా చెప్పినా అమ్మను జైళ్లో పెట్టారు. ఎందుకో అర్థం కావడం లేద'ని అమాయకంగా అడుగుతున్న ఆ పిల్ల, జైలు పాలైన తల్లిని గుర్తుకు తెచ్చుకుని గుక్కపెట్టి ఏడ్వడం అక్కడున్న వారిని కలిచి వేసింది.

ఇప్పుడు ఆ కేసు కొట్టేశారు!

విచారణ పేరుతో చిన్నారులను మానసికంగా వేధించడం సమంజసం కాదని, ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని అనేక ప్రజాసంఘాలు పెద్దఎత్తున పోరాటం చేశాయి. ఆ మహిళలను విడుదల చేయాలని రాస్తారోకోలు చేశాయి. ఫలితంగా రెండు వారాల తరువాత సెషన్ కోర్టు వారిని విడుదల చేసింది. తాజాగా జూన్ 14న హైకోర్టు కల్బుర్గి బెంచ్ ఆ కేసును కొట్టేసింది.

దీనిపై ప్రిన్సిపాల్ ఫరీదా.స్పందిస్తూ... 'నా జీవితంలో ఎన్నో సంతోషకర సంఘటనలు ఉన్నాయి. కానీ, ఈ రోజు ఇంకా ప్రత్యేకమైనది. ఈ మూడేళ్లలో నేను అనుభవించిన వేదన అంతా ఇంతా కాదు.. ఆరోగ్యం దెబ్బతింది. తీవ్ర ఒత్తిడికి గురై గుండె సమస్య వచ్చింది. ఈ కేసు నా కూతుళ్ల జీవితాలను కూడా ప్రభావితం చేసింది' అంటూ తన బాధను, సంతోషాన్ని ఒకేసారి వ్యక్తపరిచారు.

నజమున్నీసా మాటల్లో కేసు కొట్టేసిన సంతోషం ఏ కోశానా కనపడ లేదు. 'జైల్లో ఉన్న ఆ 17 రోజులూ ఎంతో నరకం అనుభవించాను. బయటికి వచ్చినా తీర్పు ఎలా వస్తుందోనని రోజూ భయపడుతూనే ఉన్నాను. జైలుకెళ్లినప్పుడు నా కూతురు ఒంటరిగా మిగిలిపోయింది. ఇరుగుపొరుగు వారు, స్కూలు సిబ్బంది అండగా నిలబడినా నా బిడ్డ దిగాలుగా ఉండేది. ఆ భయం ఇప్పటికీ వదలలేదు. ఈ కేసు నా జీవితంపై పెద్ద దెబ్బ వేసింది' అని వాపోయింది.

ఒక చిన్న సాధారణమైన ప్రదర్శన. వర్తమానంపై చిన్న విమర్శ. దానికే అప్పటి ప్రభుత్వం చెలరేగిపోయింది. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తించింది. ఏకంగా దేశద్రోహ కేసు బనాయించి, రెండు కుటుంబాలను తీవ్రంగా వేధించింది. ఇప్పుడు సత్యం ఏమిటో తేలింది. కేసు డొల్లతనం తేలిపోయింది. కానీ, ఇద్దరి మహిళల మానసిక క్షోభకు, పసిపిల్లల భయాందోళనల పర్వానికి మూల్యం ఎవరు చెల్లిస్తారు?

చలువ పందిరి

రంగాపురం నుంచి ప్రజలు నిత్యవసరాల కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామునికోట పట్టణానికి వెళ్లేవారు. వేసవికాలం కావడంతో వేడికి తట్టుకోలేక ప్రయాణం చేసే ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ ఊర్లకు మధ్యలో సీతమ్మధార అనే గ్రామం ఉండేది. అక్కడ జానకిరామయ్య రహదారి పక్కన చిన్న కిరాణా కొట్టును నడుపుతూ జీవనం సాగించేవాడు.

ఎండలు పెరగడంతో జనం బయటకు వచ్చేవారు కాదు. దాంతో జానకిరామయ్య వ్యాపారమూ పెద్దగా సాగేది కాదు. కొబ్బరి బోండాలను, పుచ్చకాయలను కూడా అమ్మసాగాడు. అయినా అరకొరగానే అమ్ముడుపోయేవి. ఓ రోజు ఎండ బాగా పెరగడంతో రామయ్య కొట్టులో ఉండలేకపోయాడు. వచ్చిన జనం కూడా కొట్టు దగ్గర నిలబడలేక వచ్చేవారు కాదు.

అప్పుడే ఓ ఆలోచన వచ్చింది. చల్లదనం కోసం పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లి కొన్ని కర్రలను, తాటి ఆకులను తీసుకొచ్చి కిరాణ ముందు ఒక పెద్ద పందిరి వేశాడు. కూర్చోవడానికి తాటి మొద్దులను కూడా ఏర్పాటు చేశాడు. దాంతో రహదారి గుండా వెళ్లేవారు పందిరి కింద కాసేపు సేదతీరేవారు. మాట్లాడుకునేవారు. కొట్టులో కొబ్బరి బోండాలు, పుచ్చకాయ, మంచినీళ్లు, మజ్జిగ కొనుక్కునేవారు.

ఒకరోజు జానకీరామయ్య కూతురు చైత్ర నాన్నకు భోజనం తీసుకుని వచ్చింది. నాన్న భోజనం చేసేంత వరకు షాపులో కూర్చుంది. ఎదురుగా కొన్ని పక్షులు కనిపించాయి. వాటి కళ్లు నీళ్ల కోసం వెతుకుతున్నట్లు అనిపించింది. వెంటనే కొబ్బరి పందిరి కింద ఉన్న కొబ్బరి చిప్పల్లో నీళ్లు పోసింది. పక్షులన్నీ కొబ్బరి బోండాల చుట్టూ కిచ్.. కీచ్.. మంటూ తిరుగుతూ నీటిని తాగుతూ చాలా సందడి చేశాయి. ఆ రోజు నుంచి జానకిరామయ్య కూడా పక్షులకు నీళ్లు పెట్టడం మొదలుపెట్టాడు. అది చూసిన జనం రామయ్యను మెచ్చుకునేవారు. పక్షులన్నీ మధ్యాహ్నం కాగానే కిరాణం దగ్గరికి వచ్చి సందడి చేస్తూ ఆ నీరు తాగి తొట్లపైన ఆడుకుంటూ గడిపేవి. అది చూసిన స్థానికులు, బాటసారులు జానకీరామయ్య కిరాణం దగ్గర కాలక్షేపం చేసేవారు. దాంతో ఆయన వ్యాపారమూ పెరిగింది. చాలా సంతోషించాడు. మనం చేసిన మంచి పని మనకు తప్పక సహాయం చేస్తుంది అనుకున్నాడు.

- ముక్కామల జానకీరామ్
63053 93291

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.



నేను గీసిన బొమ్మ

- కె. సాయి షబానా, 9వ తరగతి, జడ్. పి. బాలికల ఉన్నతపాఠశాల, మైదుకూరు, కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆగస్టులో 'ప్రాజెక్టు కె'కి కమల్

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'ప్రాజెక్ట్–కె' చిత్రంలో కమల్‌హాసన్ ఓ కీలక పాత్రను పోషించబోతున్నట్లు కొద్దిరోజుల క్రితం వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఆగస్ట్ షెడ్యూల్‌లో కమల్ హాసన్ జాయిన్ కాబోతున్నారని తెలుస్తోంది. నెలరోజుల పాటు జరిగే నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో కమల్‌హాసన్ షూటింగ్ పార్ట్ పూర్తవుతుందని సమాచారం. దీపికా పడుకొనే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సూపర్ హీరో కథాంశంతో సైంటిఫిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

దాస్ పక్కన రత్నమాలగా ...

విశ్వక్ సేన్.. సితార ఎంటర్‌టైన్మెంట్స్‌లో 'విఎస్11' సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. గీత రచయిత కృష్ణ చైతన్య ఈ సినిమాతో డైరెక్టర్‌గా చేస్తున్నారు. పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ చిత్రంలో విశ్వక్ సరసన అంజలి నటిస్తోంది. ఇప్పటికే నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా తెలుగోడి ఆత్మ గౌరవం అంటూ విశ్వక్ మాస్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా శుక్రవారం అంజలి పుట్టినరోజు కావడంతో ఆమె పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ చెప్పారు. ఈ చిత్రంలో అంజలి.. రత్నమాలగా కనిపిస్తుందని మేకర్స్ తెలిపారు. అంజలి పవర్ ఫుల్ పాత్రలోనే నటిస్తున్నట్లు తెలుస్తోంది.

త్వరలో 'లియో' అప్‌డేట్

తమిళ హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి తీస్తున్న చిత్రం 'లియో'. ఈ సినిమాపై రోజు రోజుకు అంచనాలు పెంచుతున్నారు మేకర్స్. ఇక ఇప్పటికే రిలీజైన టీజర్ సైతం మిలియన్‌లలో వ్యూస్‌ను సాధించి.. తమిళనాట సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా లోకేష్ సోషల్ మీడియాలో 'రెడీ ఆ!' అంటూ ఓ ట్వీట్ చేశాడు. దాంతో లియో సినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్ అయ్యుంటుందని పలువురు భావిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్ కమల్ హాసన్ వాయిస్ ఓవర్‌తో స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను సెవన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్‌పై ఎస్.లలిత్ కుమార్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నాడు.

'నాతో నేను' టీజర్

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య, రాజీవ్ కనకాల కీలక పాత్రధారులుగా నటిస్తున్న తాజా చిత్రం 'నాతో నేను'. జబర్దస్త్ ఫేం శాంతి కుమార్ తూర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్ టంగుటూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్‌ని నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు. మెయిన్ పాత్రలో సాయికుమార్ కనిపించారు. ఆయన బాల్యం, యవ్వనం దశలో జరిగిన విషయాలను కథగా చూపించారు. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ చెప్పారు.

పెళ్లి అంటే బాధ్యత..



'పెళ్లి అనేది చాలా ముఖ్యమైన బాధ్యత. మనకు నచ్చినప్పుడు, సమయం వచ్చినప్పుడు చేసుకోవడం కాదు.. ఆ బాధ్యతకు మనం సిద్ధంగా ఉన్నప్పుడు వివాహబంధంలోకి అడుగుపెట్టాలి. పెళ్లంటే పార్టీ చేసుకోవడం కాదు.. అది చాలా కాలం కలిసి ఉండే విషయం. అందుకే ఇలాంటి వాటిల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. నా కెరీర్ ప్రారంభమైనప్పుడు 10 ఏళ్లు బిజీగా ఉంటానని నేను భావించాను. 30 ఏళ్లకు పెళ్లి చేసుకుని పిల్లల్ని కనాలని కూడా ప్రణాళిక వేసుకున్నాను. కానీ ఆ తర్వాత నా నిర్ణయాన్ని మార్చుకున్నాను. ఈ విషయంలో నేటి తరాన్ని ప్రశంసించాలి. మనుపటి తరంలాగా ఒకరిని చూసి వారు అభిప్రాయాలను మార్చుకోవడం లేదు. నేను కూడా మొదట్లో పక్కవారి ఆలోచనలకు ప్రభావితమయ్యేదానిని. కానీ.. ఇప్పుడు అలా లేదు. ప్రతి విషయంలో సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నాను' అని తమన్నా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం తమన్నా నటించిన వెబ్ సిరీస్ లస్ట్ స్టోరీస్–2 మరికొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ వర్మ, తమన్నా, మృణాల్, కాజోల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఈ నెల 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పైవిధంగా స్పందించారు.

'ఓజీ' విలన్‌గా ఇమ్రాన్ హష్మీ



బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'ఓజీ' చిత్రంలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని ఖరారు చేస్తూ నిర్మాణ సంస్థ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. ఈ సినిమాలో ఆయన ప్రతి నాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని డీవీడీ దానయ్య నిర్మిస్తున్నారు.

టాప్‌సీడ్ జోడీకి షాక్ ఇచ్చి

సెమీస్‌కు పురుషుల డబుల్స్

క్వార్టర్స్‌లో ఓడిన శ్రీకాంత్ • ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

జకార్తా: ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో పురుషుల సింగిల్స్, డబుల్స్‌లో జోడీ సెమీఫైనల్లోకి చేరారు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్స్ సింగిల్స్ విభాగంలో హెచ్ఎస్ ప్రణయ్ రాయ్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ వరుససెట్లలో గెలుపొందగా.. మరో పోటీలో కిదాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో పరాజయాన్ని చవిచూశాడు. హెచ్ఎస్ ప్రణయ్ రాయ్ 21–18, 21–16తో జపాన్ యువ షట్లర్ కొడాయ్ నరోకాపై, డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి–సాత్విక్ సాయిరాజ్ జోడీ 21–13, 21–13తో టాప్‌సీడ్ ఇండోనేషియా జోడీని ఓడించి సెమీస్‌కు చేరారు. ఈ మ్యాచ్ కేవలం 41నిమిషాల్లోనే ముగిసింది. ఇక కిదాంబి శ్రీకాంత్ 14–21, 21–14, 12–21తో చైనాకు చెందిన లి-షి-ఫెంగ్ చేతిలో పోరాడి ఓడాడు. తొలి గేమ్‌ను ఓడిన శ్రీకాంత్.. రెండో గేమ్‌లో పుంజుకొని ఫెంగ్‌ను ఓడించాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఓ దశలో శ్రీకాంత్ 8–11పాయింట్లతో ఫెంగ్‌కు చేరువైనా.. విరామం తర్వాత ఒత్తిడికి గురై వరుసగా పాయింట్లను చేజార్చుకొని పరాజయాన్ని చవిచూశాడు.

సెమీస్‌లో ఓటమి

స్క్వాష్ ప్రపంచకప్ ఫైనల్లో మలేషియా, ఈజిప్ట్

చెన్నై: స్క్వాష్ ప్రపంచకప్ ఫైనల్లోకి మలేషయా, ఈజిప్ట జట్లు ప్రవేశించాయి. శుక్రవారం జరిగిన సెమీస్‌లో మలేషియా జట్టు 5–0తో భారత్‌ను, ఈజిప్ట్ జట్టు 6–0తో జపాన్‌ను ఓడించాయి. ఎక్స్‌ప్రెస్ ఎవెన్యూ మాల్‌లో జరిగిన తొలి సెమీస్‌లో అభయ్‌సింగ్ (భారత్) 4–7, 7–5, 7–1, 1–7, 6–7తో మలేషియాకు చెందిన ఆంగ్ సాయి హంగ్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. మరో పోటీలో జ్యోత్న చిన్నప్ప 3–7, 3–7, 7–5, 4–7తేడాతో ఐరా అజ్మన్ చేతిలో, మూడో మ్యాచ్‌లో సౌరవ్ ఘోషల్ 5–7, 7–2, 6–7, 5–7తో డారెన్ చేతిలో ఓటమిపాలయ్యారు. దీంతో ఆతిథ్య భారతజట్టు స్క్వాష్ ప్రపంచకప్‌లో ఈసార సెమీస్‌కే పరిమితమైంది. కాంస్య పతక పోటీకి భారతజట్టు జపాన్‌తో తలపడనుంది.

ఇంగ్లండ్ 393/8డిక్లేర్డ్

రూట్ సెంచరీ.. యాషెస్ సిరీస్

రూట్ (118నాటౌట్)

బర్మింగ్‌హామ్: యాషెస్ సిరీస్ తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ జట్టు రాణించింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌ను 8వికెట్ల నష్టానికి 393 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. రూట్(118నాటౌట్) సెంచరీకి తోడు క్రాలే(61), బెయిర్‌స్టో(78) అర్ధసెంచరీతో రాణించారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు శుభారంభం దక్కలేదు. డక్కెట్(12) త్వరగా ఔట్ కాగా.. పోప్–క్రాలే కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత పోప్(31), బ్రూక్(32), కెప్టెన్ స్టోక్స్(1) కూడా త్వరగా పెవీలియన్‌కు చేరడంతో ఇంగ్లండ్ జట్టు 176పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రూట్, బెయిర్‌స్టో కలిసి 6వ వికెట్‌కు 121పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో ఇంగ్లండ్ జట్టు 2వ సెషన్ ముగిసే సమయానికి 5వికెట్లు కోల్పోయి 292 పరుగులు చేసింది. లియాన్‌కు నాలుగు, హేజిల్‌వుడ్‌కు రెండు, బోలండ్‌కు ఒక వికెట్ దక్కాయి.

మూడో టెస్ట్‌కు అంపైర్‌గా నితిన్ మీనన్?

ఐసిసి ఎలైట్ ప్యానెల్ సభ్యుడు, భారత అంపైర్ నితిన్ మీనన్ రికార్డు నెలకొల్పాడు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌లో మూడో టెస్ట్‌కు అంపైర్‌గా వ్యవహరించనున్నాడు. ఐసిసి ఎలైట్ ప్యానెల్‌లో జూన్ 2020 నుంచి కొనసాగుతున్న మీనన్.. భారత్‌లో జరిగే ఐసిసి సిరీస్‌లకు అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. తొలిసారి విదేశాల్లో జరిగే ఓ టెస్ట్ సిరీస్‌కు అంపైర్‌గా వ్యవహరించనున్నాడు. నితిన్ 2020 నుంచి ఇప్పటివరకు 15 టెస్టులు, 20వన్డేలు, 20టి20లకు అంపైర్ చేశాడు.

ఆఫ్ఘనిస్తాన్ లక్ష్యం 662

బంగ్లాదేశ్ 425/4డిక్లేర్డ్

ఢాకా: ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో బంగ్లాదేశ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 4వికెట్ల నష్టానికి 425పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. శాంత్రో(124), మోమినుల్(121నాటౌట్)కి తోడు, కెప్టెన్ లింటన్ దాస్(66నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ఓపెనర్ జాకిర్ హుస్సేన్(71) కూడా అర్ధసెంచరీతో మెరిసాడు. ఛేదనలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 45పరుగులు చేసింది. ఓపెనర్లు జద్రాన్(0), అబ్దుల్ మాలిక్(5) ఔట్ కాగా.. రహమత్ షా(10), నాసిర్ జమాల్(5) క్రీజ్‌లో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 146పరుగులు చేయగా.. బంగ్లాదేశ్ జట్టు 382పరుగులు చేసింది.

గాస్కెట్ రికార్డు

600 మ్యాచులు గెలిచిన నాలుగో ప్లేయర్

పారిస్: ఫ్రాన్స్ ఆటగాడు రిచర్డ్ గాస్కెట్ అరుదైన ఘనత సాధించాడు. టెన్నిస్ చరిత్రలో 600 విజయాలతో దిగ్గజాల సరసన చేరాడు. మొత్తంగా నాలుగో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇప్పటివరకు రఫెల్ నాదల్, నోవాక్ జకోవిచ్, ఆండీ ముర్రే మాత్రమే ఈ ఫీట్ సాధించారు. బాస్ ఓపెన్‌లో 55వ సీడ్ రిచర్డ్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. హోరాహోరీగా సాగిన పోరులో ఐదో ర్యాంకర్ స్టెఫనోస్ సిట్సిపాస్(గ్రీస్)ను ఓడించాడు. మూడు సెట్లలో 7–6(8), 2–6, 7–5తో చిత్తు చేశాడు. ఇది రిచర్డ్ గాస్కెట్‌కు 600వ విజయం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68